Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 15-7-1977

రమేష్ బుక్ సెంటరు
కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా
16/118 ట్రంకురోడ్డు - నెల్లూరు
ఇచ్చట కాలేజి, హైస్కూలు టెక్స్ట్‌బుక్స్, గైడ్సు అమ్మబడును.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 27

PIONEERS
IN
TELEVISION
SERVICING
Dealers: Bharat, Televista
& Crown TVS
Contact: Ph: 935
A. B. Television
(Opp. Dt. Court)
A-9. Arabindo Nagar
NELLORE-3.

సంజీవరెడ్డి అభ్యర్థిత్వం ఆంధ్రలో తెచ్చిన సమైక్యత

కాంగ్రెస్‌ను వెంకట తిరస్కారం ఎవరి పొరపాటు కాదు. గాని కాలగతిలో జరిగిన కొన్ని పరిణామాల ఫలితం మాత్రం. ఈనాడు ఇందిరాగాంధిపై, సంజయ్‌గాంధిపై రేగుతున్న దుమారం తీవ్రత ఎన్నడూ ఇలాగే వుంటుందను కోవడం పొరపాటు. సరియైన విధంలో సర్వదెప్పేనాడు వుంటే కొంతకాలం పోయాక ఈనాడు విమర్శనకు గురి అవుతున్న చేతలే ఆనాడు ప్రశంసలు అందుకొంటాయి. సమకాలీనుల అభిప్రాయాలే చరిత్రకైనవి అనుకోవడం పొరపాటు- అందులో రాజకీయాల్లో మరీ పెద్ద పొరపాటు.



గ్రహణం తొలగింది!

తెలుగుదేశంలో గతంలో జరిగిన చరిత్ర పునరావృతం కాకపోయినా కొన్ని వర్గాలు సరిచేయడానికి కృషి జరుగుతోంది. పదేళ్ళ కిందట కాంగ్రెసువారికి సంజీవరెడ్డి రాష్ట్రపతి అభ్యర్థిత్వం తోనే అంతర్యుద్ధం జరిగింది. ఈనాడు మళ్ళీ సంజీవరెడ్డి రాష్ట్రపతి అభ్యర్థిత్వం జాతీయ రాజకీయాలలో కొత్త అధ్యాయం ప్రారంభిస్తోంది. పాలకపక్షం అభ్యర్థిగానే కాకుండా ఈనాడు ఆయన అన్ని జాతీయ పక్షాల ఆమోదం పొందిన అభ్యర్థి. ఏ కాంగ్రెసుపార్టీ తీవ్రకృషి చేసి ఆయనను ఓడగొట్టిందో ఈనాడు ఆ కాంగ్రెసుపార్టీయే ఆయనను బలపరుస్తోంది.

చరిత్రలో ఇటువంటి ఘట్టాలు

—కొరవ 10 వ పేజీలో

సూళ్ళూరుపేట ఉక్కుమనిషి శ్రీ పేరారెడ్డి హఠాన్మరణం

జమీన్ రైతోద్యమ నాయకుడు, సూళ్ళూరుపేట సమితి మాజీ అధ్యక్షుడు, ఉక్కుమనిషి శ్రీ బద్దెపూడి పేరారెడ్డి(78) గుండెపోటుతో 10వ తేది రాత్రి హఠాత్తుగా మరణించారు. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

పేరారెడ్డిగారు 9వ తేది మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డిగారి కోట పర్యటనలో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు; సభల్లో ఉపన్యసించారు. పరిపూర్ణ ఆరోగ్యంతో, చటుక్కగా వుండినారు. 10వ తేది రాత్రి పదిన్నర వరకు మామూలుగా వుండినారు; వచ్చినవారితో మాట్లాడి, వారిని సాగనంపి, తలుపువేసుకొని ఒక్కరే పడుకున్నారు. కొంతసేపటికి పొరలు పొరలుగా దగ్గువచ్చిందట, గుండె నొప్పిగా వుండిందట, తోటలోని యానాదిని పిలిచి కాటన్‌మిల్లు దగ్గరవున్న నాయుణ్ణి



పిల్చుకరమ్మన్నాడట; నాయుడు రాగా ఆసుపత్రిలో డాక్టర్ను తీసుకరమ్మన్నాడట; నాయుడు ఫర్లాంగు దూరంకూడా పోయివుండడు; పేరారెడ్డిగారు అసువులు బాశారు. అప్పుడు రాత్రి పదకొండున్నర గంట. మానవమాత్రులకి వెరువని ఘటం

—కొరవ 10 వ పేజీలో



మా ఇంటి ఇలవేలుపు
మా కంటి వెలుగు
కల్లకపటమెరుగని కారుణ్యమూర్తి
మా కనుమరుగైపోయిన

కె. వి. ఆర్

(కలవకూరు వెంకటరెడ్డిగారి)

ద్వితీయ వర్ధంతి

20-7-77 తేది బుధవారం కె. వి. ఆర్. గారి సమాధి తోటలో జరుగును. వారి పవిత్ర ఆత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

—కె. వి. ఆర్. బ్రదర్సు అండ్ సన్సు.

నలభై ఏళ్ళనాటి తొలి కాంగ్రెస్ మంత్రివర్గం



1937 జులై 14 తేది మంత్రిగా పదవి స్వీకారంనాటి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి

కాంగ్రెసు పార్టీ మన ఏభయి ఏళ్ళు వ దయేళ్ళు పూర్తవుతాయి. గడిచేన ఒకే ఒక సారి ఎన్నికలలో ఓడిపోయి, అధికారభ్రష్టం కావటంతో కాంగ్రెసు ఏభయి ఏళ్ళు ముందుగానే 'మూలేట్చా గింటాయి'! మరొక ఏభయి ఏళ్ళు—అనగా శతవార్షికోత్సవంనాటికి—అది ఏరూపంలో ఉంటుందో, అసలుంటుందో ఉండదో ఎవ్వరూ ఊహించలేము.

ఎవరో అన్నట్లు కాంగ్రెసు పార్టీ ఒక రాజకీయపార్టీగా ఏర్పడలేదు. ఒక రాజకీయ సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ, ఒక ఆర్థిక విధానాన్ని ప్రకటిస్తూ, ఒక రాజకీయపార్టీగా ప్రారంభమైన పార్టీకాదు అది. కాలక్రమేణా దేశ రాజకీయావసరాల దృష్ట్యా దాని స్వరూపంగా పరిణమించింది. స్వాతంత్ర్యానంతరం రాజకీయపార్టీ లక్షణాలు సంతరించుకున్నది. అలా కాంగ్రెసుపార్టీ అధికారానికి వచ్చేటప్పటికి అదొక 'పవర్ సీకింగ్ పార్టీ'గా మారిపోయింది. స్వాతంత్ర్యానికి ముందే కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినా, పదవులు స్వీకరించినా స్వాతంత్ర్యం వచ్చాకనే కదకు కాంగ్రెసుపార్టీ అనేది అధికారదాహం తీర్చే ఆలాశలనుగైపోయింది.

కాంగ్రెసుపార్టీ అధికారయోగం పట్టినప్పటి నుగ్గా సంవత్సరాలు 1937జులై 14తేదీన ఆరు రాష్ట్రాలలో కాంగ్రెసు

> **1937 లో తొలి కాంగ్రెస్ మంత్రివర్గ అవతరణ విశేషాలు**

మంత్రివర్గాలు ఏర్పడ్డాయి. ఆ రాష్ట్రాలు: మద్రాసు బొంబాయి, మధ్యప్రదేశ్, ఒరిస్సా బీహార్, ఉత్తరప్రదేశ్.

1937 ఫిబ్రవరి 18, 20 తేదులలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు అఖండ విజయం పొందినా, పదవీబాధ్యత స్వీకరించేదు. అందుకు కారణం—గవర్నర్లు తమ ప్రత్యేక అధికారాలను వినియోగించబోమని హామీ ఇవ్వాలే పదవులు స్వీకరించకూడదని కాంగ్రెసుపార్టీ తీర్మానించింది. ఈ వివాదం దాదాపు నాలుగు నెలలుసాగి, కడకు జులైలో ఒప్పందం కుదిరింది; కాంగ్రెసు పట్టునెగ్గింది. జులై 5, 6, 7 తేదీల్లో వార్ధాలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం, తమపార్టీకి మెజారిటీవచ్చిన ఆరు రాష్ట్రాలలో మంత్రివర్గాలను నెలకొల్పాలని తీర్మానించింది.

ఆతీర్మానం ప్రకారం మద్రాసులో సి. రాజగోపాలాచారి, బొంబాయిలో బి. జి. ఖేర్, మధ్యప్రదేశ్‌లో ఎన్. బి. ఖరే, ఒరిస్సాలో విశ్వనాథదాసు, బీహారులో శ్రీకృష్ణసిన్హా ఉత్తరప్రదేశ్‌లో గోవింద వల్లభపంత్ ముఖ్యమంత్రులుగా మంత్రివర్గాలు ఏర్పడ్డాయి. అది నలభైఏళ్ల కాంగ్రెసు అధోగమనానికి శ్రీకారంఅయింది.

మద్రాసు మంత్రివర్గంలోని మంత్రులు వారిశాఖలు, వారి పార్లమెంటరీ కార్యదర్శులు వీరు—

రాజాజీ: ప్రధానమంత్రి; పోలీసు, ఆర్థికశాఖలు; కార్యదర్శి: అయ్యదేవర కాళేశ్వరరావు.

టంగుటూరు ప్రకాశంపంతులు: రెవిన్యూ; కార్యదర్శి: తెన్నేటి విశ్వనాథం.

డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్: ఆరోగ్యశాఖ; కార్యదర్శి: ఎ. బి. షెట్టి.

డాక్టర్ పి. సుబ్బరాయన్: విద్య, న్యాయశాఖ; కార్యదర్శి: వక్క.

మౌలానా యాకుబ్‌హుస్సేన్: పబ్లిక్ వర్క్సు; కార్యదర్శి: కె. ఆర్. కరంత్.

వి. వి. మునస్వామిపిళ్ళె: వ్యవసాయం, గ్రామాభివృద్ధి; కార్యదర్శి: ఎస్. ఎస్. వరదాచారి.

ఎస్. రామనాథన్: పబ్లిక్ ఇన్ఫర్మేషన్; కార్యదర్శి: మాగంటి బాపినీడు.

వి. వి. గిరి: పరిశ్రమలు, కార్మికశాఖ; కార్యదర్శి: అయ్యంకి సూర్యనారాయణమూర్తి.

కె. రామున్నిమీనన్: కోర్టులు, జైళ్ళు; కార్యదర్శి: ఎ మాణిక్యం రాహేబు.

బెజవాడ గోపాలరెడ్డి: స్థానిక పరిపాలన; కార్యదర్శి: ఎం. భక్తవత్సలం.

అసెంబ్లీ స్పీకరుగా బులుసు సాంబమూర్తి. డిప్యూటీ స్పీకరుగా ఆచంట రుక్మిణీలక్ష్మీపతి ఎన్నికయ్యారు.


ఈ మంత్రివర్గ నిర్మాణాన్ని గూర్చి 1937 జులై 16 తేది 'జమీన్‌రైతు' లో వచ్చిన వార్తాకథనం ఇది—

"మద్రాసురాష్ట్ర శాసనసభల కాంగ్రెసు పక్షసభ్యుల సమావేశము 12 తేది మద్రాసున కాంగ్రెసు భవనమున జరిగెను. శ్రీయుత బులుసు సాంబమూర్తి గారు అసెంబ్లీ అధ్యక్షపదవికిని, శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారిని ఉపాధ్యక్ష పదవికిని అభ్యర్థులుగా నియమించిరి కౌన్సిలు అధ్యక్షపదవికి డాక్టరు యు. రామారావు గారిని నియమించిరి. ఉపాధ్యక్ష పదవికి ఎవరినైనను నియమించు అధికారమును రాజగోపాలాచారిగారికిచ్చిరి. రాజాజీగారు కె. వెంకటస్వామినాయుడుగారిని నామినేటు చేసిరి.

"మద్రాసు గవర్నరు (ఎర్స్‌కిన్) గారు 14 తేది ఉదయం 8 గంటలకు ఉదకమండలము నుండి మద్రాసు కరు తెంచిరి.

"తాత్కాలిక మంత్రివర్గపు పక్షమున సర్ కె. వి. రెడ్డినాయుడుగారు రాజీనామాను

—కొరకు 8 వ పేజీలో



మీ పంటలపై అధిక లాభాలు పొందండి...

అందుకే

పరీస్ ఎగ్రోమిన్

ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం—మీ పంట దిగుబడులను 20% లేక అంతకుమించిగానీ పెంపొందించుకోండి

- ఎగ్రొమిన్ ఆకులపై వాడేందుకు అనువైన భారత దేశపు మొట్టమొదటి ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.
- ఎగ్రొమిన్ నీటిలో కరుగుతుంది. ఇతర ఎగ్రో-కెమికల్స్‌కు అనుగుణ్యమైనది.
- ఎగ్రొమిన్ రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పెంపొందిస్తుంది.
- ఎగ్రొమిన్ పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది.

ఇంకా వివరాలకు వ్రాసేందుకు:
పారీస్ ఎగ్రొకెమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
పి.బి. బాక్సునం. 9417, బొంబాయి 400 099

జమీన్‌రైతు సభలకు పిలుపు

వెంకటగిరి జమీందారీ రైతుసభలు 1931 సెప్టెంబరు 8, 9 తేదులలో జరగబోతున్నాయని, రైతులందరూ ఆ సభలలో పాల్గొని తమ కష్టసుఖాలను తెలియ చేయడం, చర్చించుకోవడమేగాక, ఎస్టేట్ ల్యాండు యాక్టులో చేయదగిన చేయవలసిన సవరణలనుకూడా సూచించాలని జమీందారీ రైతుసంఘం తరపున ఒక ప్రకటన చేశారు. ఆ సభలను సుభాస్‌చంద్రబోస్ ప్రారంభిస్తారని ప్రకటించబడింది. అవి మూడు భాగాలుగా విభజించబడ్డాయి. మొదటిది—ఆంధ్ర రాష్ట్రీయ జమీందారీ రైతుల మహాసభ; అధ్యక్షుడు ప్రొఫెసర్ గోగినేని రంగనాయకులు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఉత్తిన పెరుమాళ్ళు నాయుడు. రెండవది—నెల్లూరుజిల్లా రైతు మహాసభ. దీనికి అధ్యక్షుడు విశ్వనాథదాసు మహాశయో: ఆహ్వాన సంఘాధ్యక్షుడు బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి. మూడవది—యువజనసభ. అందులో కాశీనాధుని నాగేశ్వరరావు జాతీయ పతాకవందనం చేస్తారని, బోసు అధ్యక్షిస్తారని ప్రకటించబడింది. ఈ సభలకు ఆహ్వానసంఘ కార్యదర్శి కటికినేని కళ్యాణరావు.

ఐతే అంతకూ సుభాస్‌చంద్రబోస్ ఆ సభలకు రాలేదు. అందుకు కారణమేమైందీ స్పష్టంగా తెలియరాలేదు. 1931 సెప్టెంబరు 5 తేది 'జమీందారీ రైతు' సంపాదకీయంలో 'కడపజిల్లా అంతఃకలహములవల్ల' ఆయన రాక నిల్చిపోయిందని అన్నారు. ఆ సంపాదకీయం చదవండి—

"ఎట్టి ప్రతిబంధకములు కల్పింపబడి నను సర్వేశ్వరుని కృపచే వెంకటగిరి జమీందారీ రైతుసభలు జయప్రదముగ జరుగుచున్నవి. కడపజిల్లావారి అంతఃకలహములతో సుభాష్‌బాబు ఆగమనము నిలచినను ఆహ్వానసంఘమువారు అసలి ఆసక్తి అత్యుత్సాహముతో సుభాష్ చంద్రునితో సమానులగు భారతీయ యువజననాయకులను త్యాగమూర్తులును

> **'జమీన్‌రైతు' తొలిసంపుటాలలో**

బొంబాయిరాష్ట్ర ప్రధాననేత పార్శీకుల భూషణుడు కె. ఎఫ్. నారిమను మహాశయుల సభలకు పిలిపించి సభలయందు ఉత్సాహ ప్రాముఖ్యతలను తరుగనీయకుండా చేయనున్నారు. కావున నారిమన్ గారి దర్శన భాగ్యమునకై అవరోధముల లెక్కింపక మండలియందు రైతుసోదరులు విచ్చేసి సభలు జయప్రదముగ సాగించెదరని నమ్ముచున్నాము.

"వెంకటగిరి సభలయందు జరుపవలసిన కార్యక్రమము గురుతరముగానున్నది. ఎస్టేటు ల్యాండ్ యాక్టునందు సవరణల గూర్చి రామదాసు పంతులుగారి మొదలగు వారికి విపుల ప్రకటనమును, మందేశ్వర శర్మగారి సవరణ రూపకమైన చట్టమును ఇంతకు ప్రకటించియున్నారము. ఇప్పుడు సవరణకు కానున్న బిల్లునందు మార్పు లేటితో చేయుటకు వీలునేరదట! ఈ రైతు పొరక్ష్యమునకు తగినట్లు ప్రవలే ఒక బిల్లును నిర్మించి శాసనసభయందు ప్రవేశపెట్టునట్లుచేసి తమ బాధల నివారణ మొనర్చుకోవలసియున్నది. ఈ కష్టప్రాప్త కార్యక్రమమును వెంకటగిరి సభలో చాలావరకు నిర్వహించవలసి యున్నది. "జమీందారునికి ఆస్తి విషయమైన యెట్టి లోపములుగాని జరుగకయే రైతుస్థితి చక్కబరచవలెయును. రైతు సమస్త భాగ్యభోగ్యములకు మూలకారణమైన వ్యవసాయస్థితి వృద్ధిచేయుటకు దక్కించవలెయును. దానివలన వచ్చుబడి జాస్తియై జమీందారునికూడ లాభము నుగూర్చును. బ్రిటిషు గవర్నమెంటునందు ప్రతిరైతు ననుభవించు సామాన్యపౌరహక్కుల కృషి భూములైన జమీందారీ రైతునకు కూడ ప్రసాదించబడవలెయును. జమీందారు, రైతు మధ్య జరుగు చేసిన తగాదాలు బ్రిటిషు కోర్టులలో సంపూర్ణ న్యాయముతో పరిష్కరింపబడునట్లు రైతుకు ధైర్యమొసంగవలయును. స్వేచ్ఛగను గౌరవముగను జీవయాత్ర గడపవలెనన్న రైతును జమీందారు ఏ విధముగానైనను హింసించుటకు సహాయపడు సూక్ష్మతమావకాశములను గూడా నిర్మూలించవలయును. జమీందారు తన ధర్మమును తప్పినచో ఆవంతవరకు ఒత్తిడిచేసి సన్మార్గవర్తిగ చేయు శక్తి రైతుకు దక్కవలయును. ఇట్టి ప్రధాన సూత్రములతో ఒక చట్టమును ఈ సభలు తయారు చేయునని నమ్ముచున్నాము.

"రా. దు. కేబుల్ సభలో తమహక్కు

—కొరకు 8 వ పేజీలో

అదుపుతప్పిన ధరలు

నిత్యావసర వస్తువుల ధరలు పూర్తిగా అదుపుతప్పిపోయాయి. జనతా పార్టీ అధికారానికి వచ్చిన తర్వాతనే వ్యతిరేకస్తువు ధర యాభైశాతం వరకు పెరిగిపోయింది. ఇది నిజంగా అనుకున్నదో, ఏ పరిస్థితుల దాపురిస్తుందో అని దోళన కలగజేస్తుంది.

చిక్కుడు ధర పెరిగింది; 70 కిలోల బస్తా బియ్యం రెండు వందలకు పైగా రూపాయలు పెరిగింది. కాని ఇతర వస్తువుల పెరుగుదల పోలిస్తే ఇదే తక్కువేమో అనిపిస్తుంది. కందిపప్పు విషయం తీసుకొంటే – మూడు రూపాయలుండినది, ఈ రోజు నాలుగున్నర రూపాయలు! వేరుశనగ మూడె సంవత్సరం ఇంతల కిలోకు మూడు రూపాయలు పెరిగింది. ఇప్పటికే ప్రతా, ఎమర్జెన్సీకి ముందు రోజుల్లో కూడా, కిలో పదిరూపాయలు అమ్మలేదు! యద్ర గత వడం ధర కిలో రూ 1-60 లకు గంతు వేసింది! ఈ విధంగా చెప్పుకుంటూపోతే, ఉప్పు మినహా ప్రతి వస్తువుధర పెరిగిపోయింది. నిత్యావసర వస్తువు కాదనుకోండి; తీపి వస్తు కిలో దాదాపు యాభైరూపాయలు! పది రూపాయలున్న వస్తువు యాభై రూపాయలు కావడమనేది అసాధారణమైన విషయం. ధరల పెరుగుదల ఈ విధంగానే కొనసాగితే, దాని విపరీత పరిణామాలు ప్రతిఒక్కరూ కళ్లారా చూడక మానవు.

జనతా ప్రభుత్వం అధికారానికివచ్చి నూరు రోజులు దాటింది. ఈ నూరు రోజుల్లో అది ఏమి సాధించింది అని ప్రశ్నించుకుంటే– కరువన్న ఉపాయమర కార్యక్రమం, సంజయ్‌గాంధీ గూర్చిన గోలతప్ప, ప్రజల నిత్యజీవితంలో ప్రత్యక్షంగా కనపడేదని ఒక్కటీ లేదు. ఇది జనతా ప్రత్యర్థులమాటకాదు; జనతాపార్టీ ప్రాయమే. ప్రతిరోజానికి, ప్రతికవృకు గత ప్రభుత్వాన్ని నిందించడం, బాధ్యత కాంగ్రెస్ వారిదేననడం ఎన్నికల వరకు ఉపయోగపడి వుండవచ్చు కాని, ఇన్ని నెలల తర్వాత ఆ పాత మాటలే విసరడం పెడితే చెల్లుబడికావు. ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు, పరాభవించారు; జనతాపార్టీమీద అకుంఠితమైన విశ్వాసాన్నుంచి దానికి అధికారాన్ని అప్పగించారు. కేవలం ప్రజాస్వామ్య పునరుద్ధరణకో, పత్రికల స్వేచ్ఛకో, ఆత్యయిక పరిస్థితిని ఎత్తివేయడానికో ప్రజలు జనతాపార్టీకి అధికారాన్ని ఇవ్వలేదు. అవి సామాన్య ప్రజలకు పట్టిన సమస్యలుకాదు. అంతకు మించిన ఆశలు, నమ్మకాలు వారికుండబట్టే, కళ్ళు మూసుకొని జనతాపార్టీని ఎన్నుకున్నారు. జనతానాయకులు పైకం. ఎన్నికలనంతరం, అధికార స్వీకారం తర్వాతకూడా ప్రజల్లో విపరీతంగా ఆశలు రేకెత్తించారు. కాని క్రియలో వాగ్దానాల చెల్లింపు జరగలేదు. ఆ అసంతృప్తి, ఆశాభంగం ప్రజల్లో స్పష్టంగా కనపడుతుంది.

ధరల విషయంలో జనతానాయకులు వ్యాపారస్తులను హెచ్చరిస్తూనేవున్నారు; బెదిరిస్తూనేవున్నారు. కాని హెచ్చరికలతో ధరలు తగ్గవనేది అనుభవసిద్ధ సత్యం. ఎమర్జెన్సీ ప్రారంభంలో ధరలు తగ్గిపోయాయి; ప్రతివస్తువు ధర తగ్గింది; ధరలు తగ్గడంతో పాటు వస్తువు కొరతా లేకుండాపోయింది. వ్యాపార వ్యవస్థలో అంత సత్ఫలితం ఎందువల్ల కలిగింది? కఠినమైన చర్యలు తీసుకోబట్టి భయం కల్గించబట్టి సాధ్యమైంది. దౌర్జన్యాలు, అత్యాచారాలు అవసరంలేదు; చట్టబద్ధంగానే అటువంటి చర్యలను యిప్పుడుపూనుకుంటే, ధరలు తగ్గకుండాపోవు. ఈవిషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక్కటే ఏమీ చేయలేదు; రాష్ట్ర ప్రభుత్వ సహకారంకూడా కావాలి. రాష్ట్రప్రభుత్వం ధరల పెరుగుదల విషయం అసలు పట్టించుకోవడం లేదేమోననిపిస్తుంది. ఏమైనా కేంద్రం లోని జనతా ప్రభుత్వంకాని, రాష్ట్రం లోని కాంగ్రెసు ప్రభుత్వంకాని ధరల

జమీన్ రైతు

సమస్యకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి; అది పెరగకుండా వెంటనే అరికట్టగలగాలి. రాష్ట్రంలో ధరలు పెరిగితే ఆ పరిస్థితులే పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా, జనతాపార్టీయే వుపయోగించుకోగలదని, లాభపడగలదని కాంగ్రెస్ నాయకులు గుర్తించాలి!

★

ఇందిరాగాంధివల్ల చీలిన కాంగ్రెస్ ఆమె నిష్క్రమణతో ఏకంకావాలె!

జనవాణి

1969లో నీలం సంజీవరెడ్డిగారి రాష్ట్రపతి అభ్యర్థిత్వంతో కాంగ్రెస్ చీలిపోయింది. ఈనాడు మళ్ళీ ఆ రెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని బలపరచడంతో కాంగ్రెస్ రాజకీయచక్రం పూర్తిగా ఒక్కచుట్టు తిరిగినట్లు, కాంగ్రెస్‌పార్టీ మళ్ళీ ఒకటైందా అనిపిస్తున్నది. కాంగ్రెస్ 1969లో తాను చేసిన పొరపాటుకు ఇప్పుడు పరిహారం చెల్లిస్తున్నది.

కాబట్టి సంజీవరెడ్డిగారి రాష్ట్రపతి ఎన్నికతో కాంగ్రెసు, పాత కాంగ్రెసు ఏకం కావడం ఎంతో సముచితంగా ఉంటుంది. అటు జనతాపార్టీలోని కాంగ్రెసీయులు, సి. ఎఫ్. డి., చంద్రశేఖర్ - మోహన్ ధారియాలవంటి కాంగ్రెస్ పోషకులు ఒక్కసారి పునరాలోచన చేసుకోవాలి. శ్రీమతి ఇందిరాగాంధీవల్ల చీలిన కాంగ్రెస్, ఆమె నిష్క్రమణతో ఏకం కావడం ఎంతైనా బాగుంటుంది. అది కష్టసాధ్యం కూడాకాదు. వందసంవత్సరాల మహోజ్జ్వల చరిత్రకలిగి, స్వాతంత్ర్యాన్ని సముపార్జించి, అభ్యుదయ ప్రపంచంలో ఇండియాకు సముచితస్థానాన్ని సంపాదించిన కాంగ్రెస్‌ను భావికాలంవారు మరచిపోయేలాచేయడం భావ్యంకాదు. జనతా పార్టీ నిజరూపం మొన్న శాసనసభ ఎన్నికల్లో బయటపడింది. మేమంతా ఒకటే నంటూ ఉత్తరప్రదేశ్, హర్యానాలను బి. ఎల్. డి., ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్‌లను జనసంఘీయులు పంచుకొని, జనతాపార్టీలోని పాతకాంగ్రెసీయుల్ని, సి. ఎఫ్. డి. ని, చంద్రశేఖర్‌వంటి అభ్యుదయ కాంగ్రెస్ వాదుల్ని వుత్తవారినిచేయడం జరిగింది.

అన్ని పార్టీలలోని కాంగ్రెస్ వాదులకు ఇది కనువిప్పుకావాలి. కాంగ్రెస్, పాత కాంగ్రెస్, సి. ఎఫ్. డి. వగైరా పార్టీలలోని లజ్జాలైన నాయకులు తీవ్రంగా ఆలోచించి, అందరూ కాంగ్రెసు జెండాక్రిందకు రావాలనేది దేశహితైషుల ప్రగాఢవాంఛ.

—జి. ఎస్. రాజశేఖరం

తోటపల్లిగూడూరు

★

ఆచార్యరంగా

రాజ్యసభలో ఏర్పడిన ఖాళీకి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆచార్యరంగాను నియమించడం అన్నివిధాల సముచితంగావుంది. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వుదారజ్ఞతకు యిది నిదర్శనం.

తన జీవితాన్ని, సర్వస్వాన్ని దేశసేవకు, రైతాంగసేవకు అంకితంచేసిన మహావ్యక్తి శ్రీ రంగా. ఆయనొక రాజకీయ చైతన్యసవంతి. అటువంటి మహానాయకుడు అజ్ఞాతంలోవుండడం దేశానికి అరిష్టమనిపించింది. ఆ కొరతను తీర్చినందుకు కాంగ్రెస్‌నాయకులకు ధన్యవాదములు చెప్పాలి.

—డా॥ డి. సూర్యభగవాన్లు

వేంట్రప్రగడ

★

శాసనసభల్లో మనవాళ్లు ఏమిచేస్తున్నారు?

నెల్లూరు జిల్లాకు సంబంధించిన ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఆయా సభల్లో ఏమిమాట్లాడుతున్నారు? వారడిగే ప్రశ్నలేమిటి? వాటికి ప్రభుత్వం ఏమి సమాధానమిస్తున్నది? ఏమైనాబిల్లులుకాని, తీర్మానాలు కాని ప్రవేశ పెడుతున్నారా? ప్రభుత్వపక్షంవారుకాని, ప్రతిపక్షం వారుకాని జిల్లాసమస్యలను, జిల్లాప్రజల కష్టసుఖాలను ప్రభుత్వదృష్టికి ఎంతమాత్రం తెస్తున్నారు?

ఏటి విషయమే తెలియడంలేదు. దిన పత్రికల్లో పేరున్న ఏ కొద్దిమంది మాట్లాడినే ప్రధురణవుతుంది కాని, అందరిని సంక్షిప్తంగా కూడా రిపోర్టుగావు. ప్రతిపక్షంలో వున్నవుడు మన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి పేరు నిత్యం పేపర్లో కనబడేది. ఇప్పుడు అదీ మరుగైపోయింది. సభ్యుల ప్రసంగాలు వగైరాలు ఆయా

—కొరవ 10 వ పేజీలో

వి. ర. సం. లో శ్రీశ్రీ

'మాటకచేరి' శీర్షిక (జూలై 8 తేది)లో రాసిందానికి కొద్ది సవరణ అవసరం.

తనను విదూషకుడుగా వర్ణించుకున్న శ్రీ శ్రీ తానే ఒక 'ప్రహసనం'లో దిగజారినందుచేత, ఆయన అధ్యక్షుడుగా ఉండిన విప్లవ రచయితల సంఘం క్రమశిక్షణాచర్యకు పూనుకోవలసి వచ్చింది. నిజానికి, శ్రీశ్రీది 'ప్రహసనం' కూడా కాదు. తన వ్యక్తిత్వానికి తన మహోన్నత సంప్రదాయానికి తానే చేసుకున్న ఘోరమైన అపచారం. తద్వారా, అత్యంత విషమసమయంలో ఆయన సంస్థపట్ల అపచారంచడం జరిగింది. కాబట్టి ఈ 'ప్రహసనం' చాలా ఖేదంతో కూడుకున్న నాటకంగా పర్యవసించింది, తనకూ తన సంస్థకూ అభిమానులకూ చాలా మనస్తాపం కలిగించింది.

శ్రీ శ్రీ సజాయిషీ చెప్పుకున్న తర్వాతనే సంస్థ ఆయనను సాధారణ సభ్యుడుగా కొనసాగనిచ్చింది. అధ్యక్ష స్థానానికి తానే రాజీనామాచేసి ఆ సభకు ముందుగానే కార్యదర్శికి పంపారు.

సంస్థ అధ్యక్షపదవికి శ్రీశ్రీ 'బ్రహ్మ ముడి' ఏదీలేదు. అధ్యక్షపదవినే కాదు దేయడంలోనే "అంతరార్థం" ఒకేఒక్కటి –కార్యవర్గాన్ని అక్షరాలా కార్యవర్గంగా మార్చాలనే సంకల్పం! కిరీటప్రాయం కావల

మేము-మీరు

సిన ఒక స్థానం శిరోభారంగా పరిణమించిన మాట నిజమే అయినా, పద్దిమోత బరువు లాంటి కొన్ని అలంకారాలను తీసివేసి, కార్యవర్గం పైబారుకూడా కుదించి, దాన్ని 'వర్కింగ్ గాడీ'గా రూపొందించాలని పునర్నిర్మాణానికి పూనుకున్నందుచేతనే, అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలను తీసివెయ్యడం జరిగింది. అంతేగాని, ఆ స్థానాలలోని ఖాళీలను పూరించేందుకు సంస్థలో యోగ్యులే లేరని అర్థంకాదు. అది వేరే విషయం.

కావలి —కె వి రమణారెడ్డి

వి. ర. సం. కార్యదర్శి

★

చిల్లకూరు సుబ్బరామరెడ్డిగారు

ముదివర్తిపాళెం

10.7.77 తేది ఆదివారం స్వర్గస్థులైనారు

వారి

కర్మక్రతువులు

20—7—77 బుధవారం శిలాప్రతిష్ఠ

21—7—77 గురువారం శిలోద్వాసన

కాళహస్తి పుణ్యక్షేత్రములో జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఇట్లు,

చిల్లకూరు రాఘవరెడ్డి, చిల్లకూరు అభిరామరెడ్డి,

కుమారులు

యరమాక సీతారామమ్మ, కారెంపూడి పంకజమ్మ

కుమార్తెలు

యరమాక వెంకటరమణారెడ్డి, కారెంపూడి ఆదిశేషారెడ్డి

అల్లుళ్ళు

మార్చి క్లాసులకు అడ్మిషన్లు జులై 13 నుండి

కోర్సులు

★ ఎస్. ఎస్. సి. (ప్రైవేటుగా పోవువారికి ఇంగ్లీషు లేదా తెలుగు మీడియం)

★ ఎస్. ఎస్. సి. (రెగ్యులర్)

★ ఇంటర్ (జూనియర్ లేక సీనియర్)

★ జనరల్ ఇంగ్లీషు / గ్రామరు (ఇంటర్ స్టాండర్డు)

★ C. A. ఎంట్రెన్స్; A. M. I. E., B. A., B. Sc. (Maths)

—వివరాలకు సంప్రదించండి—

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి

(స్థాపితం : 1950)

పొగతోట - నెల్లూరు-1.

(బ్రాంచి : 21.46, బాలాజీనగర్-నెల్లూరు-2.)

ప్రిన్సిపాల్ డి. వి. రావు M. A., M. Sc.,

డైరెక్టర్ డి. శ్రీనివాసరావు

కలుపు-

నివారణకు సులువైన, సలీసైన మార్గం కావాలి!

వ్యవసాయం ఈ నాడు ఒక పరిశ్రమతో సమానమైపోయింది. పూర్వం వ్యవసాయమంటే తేలికైన వృత్తి. విత్తనాలు చల్లి వచ్చాడు, పండిస్తారని ఇతర వృత్తుల వాళ్ళు అనుకునే వారు. ఇదివరకు నారు గుచ్చుకుంటే, మధ్యలో నామమాత్రం కలుపు మొక్కలు తీసుకోవడం తప్ప, కోతవరకు పనివు చేసేవాడు. రైతుకు



సంవత్సరం పొడవునా పెద్ద కాల్లో వ్యక్తి నొప్పులు పట్టేటట్టు పోద్దాక, శీతలం నొప్పులు పుట్టేటట్టు దిద్దాక, పొద్దుపోయేదికాదు. చెట్ల క్రింద కొంచెం పోయిరావడానికి, ఇతర వృత్తి పనులు చూసుకోవడానికి కావలసిన తీరిక వుండేది. ఈ తీరిక వాక్యాలు ప్రవాదకరంగాకూడా పరిణమించేదను కోండి. అసూయాద్వేషాలకు, పార్టీకక్షలకు అది దారితీసేది.

రైతుకు తీరిక సుఖమేకాదు, అల్పులా దాలాతక్కువ. కూట్లో గింజలుండేవాలు. వ్యవసాయానికి దబ్బుగా పెట్టిగవ్వ అవసరం ఉండేదికాదు. ఎకరాకు మహాఎక్కువైతే నాలుగైదు తూముల ధాన్యం ఖర్చు అయ్యేదని చెప్పేవారు. వేత, కలుపు కోత తప్ప ఇంకేమి పని వుండేదికాదు. ఒక్కొరైనా రైతులు సంతృప్తిగా, సావధానంగా వుండేవారు. అందువల్లనే ఆనాడు వ్యవసాయమంటే ఇతరులకు అసూయగా వుండేది.

అప్పుడు? పరిస్థితు లారుమారైనాయి. ఇప్పుడు వ్యవసాయమంటే పరిశ్రమతో సమానమే. పరిశ్రమకు ఎట్లాయితే పెట్టుబడి కావాలో, అంతకు శ్రద్ధా సక్తులు కావాలో, వ్యాపారధోరణి కావాలో, ఈ నాడు వ్యవసాయానికి అన్నీ అవసరమవుతున్నాయి. బ్యాంకులో నో తీసినా లేనో తయారుగా డబ్బు పెట్టకు పోతే వ్యవసాయం ఒక్క అడుగుకూడా ముందుకు సాగదు. ట్రాక్టరు బాడుగ, దుక్కిలో కాంప్లెక్సు, పైన యూరియా; సకాలంలో రేటులో కూలీలకి వ్యయం, ఎలక్ట్రిసిటీ బిల్లు, అధిక దిగుబడి వంగడాలన్నీ ఈనాటి వ్యవసాయంలో అదనపు ఖర్చులు. ఎకరాకు కనీసం ఏడెనిమిది వందలైనా

—తరువాత 9 వ పేజీలో

స్త్రీ విముక్తి ఇక్కడేవుంది!

★ భర్తల ఆదాయంమీద ఆధారపడి సుఖంగా బ్రతకాలనే మనస్తత్వం నుండి బయటపడి శ్రమైక జీవన సౌందర్యోపాసకులు కావాలి!

★ సంతానోత్పత్తిలోనేకాక సమాజోత్పత్తి కార్యక్రమాల్లోకూడా పాలుపంచుకోగలగాలి!

అప్పుడే చైతన్యమూర్తులు పెరుగుతారు!

వనిగట్టుకుని, ప్రదర్శనలో సుకవు కోసం స్త్రీపాత్రలు లేకుండా రచించిన నాటకాలున్నాయిగాని స్త్రీలులేని జీవితం కాని, స్త్రీపాత్రలులేని సాహిత్యంగాని లేదు. అయితే స్త్రీపాత్రలు చాలావున్నా చైతన్యవంతమైన స్త్రీ పాత్రలు తెలుగు సాహిత్యంలో చాలా తక్కువ. అలాంటి స్త్రీపాత్రలగురించి యీ ప్రస్తావన.

సాహిత్యంలో చైతన్యమూర్తి అయిన స్త్రీగురించి చెప్పుకోబోయేముందు నిజ జీవితంలో స్త్రీగురించి ఆలోచించాలి. అనాదినుండి ఆడది ఎలా బ్రతికిందో తెలుసుకోవాలంటే వస్త్రాలంగకాలాంటి మన జానపద సాహిత్యం తవ్విచూస్తే అర్థమవుతుంది. 'ఆడదైపుట్టేకంటే అడవిలో మానైపుట్టడం మేలు'లాంటి సామెత వెనుక మొత్తం ఆడజాతి నిర్వేదంతో బ్రతుకు దాగుంది.

కలవారి కోడలు కలికి కామాక్షి
కడుగుచున్నది పప్పు కడవలోపోసి...

ఆసమయంలో పుట్టింటినుండి వచ్చిన అన్నగారికి 'కాళ్ళకు నీళ్ళిచ్చి కనీరు నింపు'తుంది చెల్లెలు. 'మా అన్నలొచ్చారు మమ్ము పంపుతారా?' అని చెల్లెలు అత్తను అడుగుతుంది. అత్త మామ, బావ తోడికోడలు చివరికి భర్త. అతనొప్పుకో బట్టే ఆ దిన్నారి పుట్టింటికి ప్రయాణమవుతుంది. 'కలవారి కోడలి'కే ఇంటిలో యింతగా ఒదిగివుండాల్సిన పరిస్థితుంటే రెక్కాడితే డొక్కాడని నిరుపేద ఇల్లాలు పుట్టింటికి ఒదిగి వుండాల్సిందేకదా?

కూలినాలి జనం పెత్తందార్లకు దాని సల్లా పడివున్నట్లే ఆడవారు మగవారికి అణగి మణగి వుండవలసిరావటం ఆనాటి

కావ్యంద్వారా బాల్యవివాహాల అనర్థకాలను మనసుకుతాకేలా ఆ బాలకన్నెలకన్నీటిచిమ్ము లోకానికి తెలిసేలా చిత్రించారు గురజాడ.

గురజాడ 'కన్యాశుల్కం' లాంటి నాటకం ద్వారా విశ్వసాహిత్యంలో నిల్చిపోదగిన మధురవాణి లాంటి పాత్రను సృష్టించి స్త్రీలోని చైతన్యాన్ని లోకానికి స్పష్టంగా చూపారు. మధురవాణి పాత్ర అనలేం. 'మనమధ్య అన్నిసమయాల్లోను పట్నవాసంలోను పల్లెసీమలోను సునాయాసంగా, అతి సమర్థవంతంగా సంచరించగలనేర్పు, చలాకీతనం చమత్కారం, సౌజన్యం ఆమె సొమ్ములు.' తన

తెలుగు సాహిత్యంలో స్త్రీ

శ్రీమతి కృష్ణాబాయి

నుండి ఈనాటివరకు తరతమ భేదాలతో వుంటూనేవుంది. 'ఆడది, సేవకుడు, డోలు ఎప్పుడు మోదబడుతూనేవుండాలని లేకుంటే అవి లొంగవ'ని తాతాలు గ్రంథాలలో చెక్కిపెట్టారు. అందుకే.

ఏటికేతంపట్టి ఎయిపుట్లు పండింది
ఎన్న డూ మెతుకెరగనన్నా
గంటిలో మెతుకెరగనన్నా

అంటూ బంగారురాసులు పండిందిపోసి తిండికి మొగంవాచే కూలన్నలాగే ఇంటిని మాత్రమే తీర్చిదిద్దే ఆడది సమాజంలో చెప్పుకోదగ్గ స్థానం, స్థాయిలేకుండానే పద్దు మొద్దులా బ్రతుకుతోంది.

కార్యేషు మంత్రి, కరణేషు దాసి, శయనేషు రంభా... అంటూ మగవాడి కోసమే ఆడది ఎన్నివిధాల పాటుపడాలో, ఎంత ఓర్పుతో భూదేవిలా సంచరించాలో 'క్షమయా ధరిత్రీ' అంటూ నిర్దేశించారు. మగవాడు కన్నతల్లిని, కట్టుకున్నదాన్ని, కన్నబిడ్డను ఎంత చులకనగా చూసుకోవాలో ఏగ్రంథాలలోను చెప్పరు. పైగా 'కార్యేషుమంత్రి' అన్నారుకదా అని ఎవరైనా స్త్రీతో మంత్రాంగం చేస్తారేమోనని 'స్త్రీ బుద్ధి ప్రళయాంతకః' అని కూడా చెప్పారు. కాంతా కనకాలు అని జోడించి బంగారంలాంటి జీవంలేని పదార్థంతోపాటు స్త్రీని కూడా గర్హించ ప్రతిమను చేశారు.

పెంపుడు చిలక సో తే అతనితోపాటు సజీవంగా ఆడదాన్ని హతమార్చి దానికి సతీసహగమనమనే ముద్దుపేరు పెట్టారు. ఇలాంటి శతకోటి దురాచారాలను దుయ్యబట్టి రాజారామమోహనరాయ్, వీరేశలింగంలాంటి సంస్కర్తలు స్త్రీలను మనుషులుగా నిలబెట్టేందుకు, సమాజంలో మార్పుతెచ్చేందుకు నడుంకట్టారు. ముక్కుపచ్చలారని బిడ్డల వివాహాలు మాన్పించి, పురుష సంపర్కం మెరుగకుండానే విధవరూపుదాల్చిన కన్యలకు మళ్ళీపెళ్ళిళ్ళుచేసి, ఆడపిల్లలకు చదువుచెప్పించి వారిలో చైతన్యదీపాన్ని ప్రకాశింపజేయగలిగారు. 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ' లాంటి కథా

సమాజం ఎలా భావిస్తుందో, తన బ్రతుకేమిటో స్పష్టంగా తెలుసు మధురవాణికి. "బ్రతుకనేది వుంటే వలపు వన్నెతెస్తుంది. అంగడి వాడికి మిఠాయిమీద ఆశా, సానిదానికి వలపు మనస్సుగోనే అణగాలి" అంటుంది.

"కొద్దికాలం ఉండే యవ్వనాన్ని ఆధారం చేసుకుని బతికే కులానికి వలపు ఒక్కటేకాదు – బంగారం మీద. శృంగారం వన్నెచెడిన దగ్గరనుండి బంగారం కదా వన్నె తేవాలి?" అంటుంది మధురవాణి. సొమ్ము గురించి, లోకంగురించి స్పష్టమైన అవగాహన ఉన్నా కాసులే కైలాసమని భావించే మామూలు బొమ్మకాదు మధురవాణి. మానవత్వంతో కష్టాల్లో ఉన్నవారికి సాయపడుతూ గిరీశంలాంటివగల్మారులకు తగు సమాధానం చెప్పగల నేర్పరి.

"వృత్తిచేత వేశ్యను గనుక చేయవలసిచోం ద్రవ్యాకర్షణ చేస్తానుగాని మధురవాణికి దయాదాక్షిణ్యాలు సున్నయని తలిచారా?" అని కరటకశాస్త్రి అనేసరానికి సాయపడుతుంది.

"మందివారియెడల మంచిగాను, పెద్దవారియెడల పెద్దగాను వుండమని, చెడని వారిని చెడగొట్టవద్ద"ని తల్లి ఉపదేశించిందంటుంది చైతన్యంగల మధురవాణి. ఇదంతా ఆ ఆశయాలు నిలబెట్టుకుంది. ఇంతగొప్ప మధురవాణిని మన కళ్ళముందుంచిన గురజాడ వేశ్యలపట్ల, మానవత్వంపట్ల, సదభిప్రాయం కలిగిన మహానీయుడు. 'సంఘంలో లెక్కలేనంతగా వ్యభిచారులైన భర్తలు, భార్యలున్నారు. స్పష్టంగా తనవృత్తిని తెలియపరిచే వేశ్య వారందరికన్నా అధమురాలెట్లా అవుతుంది? పైగావేశ్య ఏవివాహ ప్రమాణాన్ని భగ్నంచేయటంలేదు, వీళ్ళవలె' అని 1909లోనే రాశారాయన. అభ్యుదయకరమైన తాత్విక విజ్ఞాన, మేధస్సుగన్న మధురవాణిని శ్రీశ్రీ 'Vessel of life' 'జీవితపాత్రిక' అన్నారు.

—తరువాత 9 వ పేజీలో

తేనె ఎందుకు తియ్యగా వుంటుంది!

ఒయ్యారపు సొగసులు ఒలకబోస్తూ పాపికొండల మధ్య పారే గోదావరి జలాలమీద లేతసూర్యుని కిరణాలుపడి తళతళలాడుతుంటే, అది ఆ ఉషోదయానికి అక్కడి ప్రజల నూతన జీవితకాంతులకు సంకేతంగా కవులు వర్ణిస్తారు.

అక్కడి కొండలకోనలు అసహాయశూరులు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన అమ్మలకు తమ్ములు. మరి అంతటి ధీరులనూ, శూరులనూ మైదానప్రాంతాల నుండి వచ్చిన మధ్య దళారీ షాహుకార్లు ఎలా దోపిడి చేయగలిగారు?

అమాయకులైన కొండజాతి ప్రజలకు రక్షాకవచంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ ఆవిర్భవించింది. దీని కార్యకలాపాలు 17 జిల్లాలకు వ్యాపించివున్నాయి.

ఇప్పుడు గిరిజనులు తెచ్చే సరుకుకు సరియైనధర పలుకుతుంది.

సమాజంలోని మన అమాయక సోదరులకు విముక్తి కలిగిందనే ఆనందంలో వారు తెచ్చిన తేనె మనకు మరీ తియ్యగావుంటుంది.

షాహుకార్లు కొన్న గిరిజన ప్రాంత భూములు తిరిగి గిరిజనుల దగ్గరకే పరుగెత్తుకుంటూ వెళ్ళాయి.

ఆం. ప్ర. సమాచార, పౌరసంబంధశాఖ - హైదరాబాదు 6/77-78

నెల్లూరు కబుర్లు

విమర్శకుడు

మంత్రి సరసప్ప

17 తేది (16 కాదు) సా. 4 గంటలకు జరిగే వాకాటి సంస్థల 43వ జన్మదినోత్సవంలో కర్నూలు మంత్రి శ్రీ కె. వి. సరసప్ప ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ పండగకు వస్తున్న మంత్రి గారిని అందరినీ రమ్మని పిలుస్తున్నారు.

మంత్రి ఒకరోజు ఇక్కడ వుంటారు. సాయంత్రం, ఆ తరువాత కార్య క్రమా ల్లో పాల్గొంటారు; వాకాటి తర్వాత నెల్లూరువచ్చి, గారపాటివారి సహాయార్థం జరిగే బయలాట నృత్యానికి ముందు పెద్దలతో కాసేపు ఆనందిస్తారు; అర్థరాత్రి మద్రాసు పోతారు.

మోసపోకుండా ముందే మేలుకున్నారు!

మెడికల్ కాలేజి ప్రయత్నం నీరు గారిపోయింది. వెనకాల జరిగిన విషయం ఏమిటంటే డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు సెక్రెటరీనంటూ, నెల్లూరుకు రాకముందే హైదరాబాదులో గవర్నరు వగైరాలను కలుసుకొని వాళ్ళతో మాటలాడుకొని, మన మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డిగారిని, శ్రీ అల్లాడి వాసుదేవన్‌ను కలుసుకొని నెల్లూరులో దిగిన శ్రీనివాసన్‌తో మోసపోకుండా, మనవాళ్ళు ముందే మేలుకున్నందుకు సంతోషించాలి! అంతేకాదు, ఈ ప్రమాదంనుండి తప్పించినందుకు చిత్తూరు జిల్లా పెద్దలకు ధన్యవాదాలు చెప్పాలి.

8 తేది జరిగిన అడ్‌హాక్ సబ్‌కమిటీ సమావేశానికి వచ్చిన శ్రీనివాసన్‌గారు గైరుహాజరు! మొదటినుంచి అనుమానిస్తూ, అర్థమౌతున్నంతలోనే ఈ ప్రయత్నానికి హాజరు చెప్పిన శ్రీ ఆర్. ఎల్. రెడ్డి; ఈ ట్రస్టు సంగతి సందర్భాలు, శ్రీనివాసన్‌గారి విశ్వరూపాలు తెలుసుకొని వచ్చిన ఎం. పి. శ్రీ జనార్దనరెడ్డి- సమావేశానికి వున్నసంగతి కుండ బద్దలుకొట్టినట్టు చెప్పివేశారట. ఆర్. ఎల్. రెడ్డిగారు సి. పి. రామస్వామయ్యర్ కుమారుడు, ట్రస్టు పోషకుడు అయిన శ్రీ సి. ఆర్. పట్టాభి రామన్‌కు ఒకజాబు వ్రాశారు. మెడికల్ కాలేజి ప్రతిపాదన, ట్రస్టుసహాయం, పుట్టిన్న మతలబులు సందేహాలు అన్నీ అందులో పొందుపరిచారు. ట్రస్టు సమావేశం వాయిదాపడిందని, ట్రస్టు విధానాలు నిర్ణయించటకు, వాటిని అమలు జరుపుటలో సరైన వ్యక్తులను ఎన్నుకొనుటకు పాత్రులుగా ట్రస్టు సమావేశాన్ని త్వరలో జరుపుటకు తనవుద్దేశ్యాలను వెల్లడించడం; మరోసంస్థ – సి. పి. రామస్వామయ్యర్ ఫౌండేషన్‌నుగూర్చి వివరించడం బదులు, పట్టాభిరామన్‌గారు, ఆర్. ఎల్. రెడ్డిగారి జాబులో వ్యక్తపరచిన విషయాలకు సూటిగా సమాధానమివ్వలేదు. పట్టాభిరామన్‌గారి జవాబును ఆర్. ఎల్. రెడ్డిగారు చదివి వినిపించారు. జనార్దనరెడ్డి ఇంకా స్పష్టమైన విషయాలు చెప్పారు. ట్రస్టుకమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. కె. రామకృష్ణగారితో మాట్లాడితే, ట్రస్టుబోర్డు సమావేశమే జరగలేదని, నెల్లూరు కాలేజీనిగూర్చి నిర్ణయించుకోలేదని, శ్రీనివాసన్ వ్యవహారమేమిటో తమకు తెలియదని చెప్పారట. అదేకాకుండా ప్రయివేటు కాలేజికి ప్రభుత్వం అనుమతియిచ్చే ప్రశ్నేలేదనికూడా జనార్దనరెడ్డి చెప్పారట.

దీంతో ట్రస్టు ఆశ ముగిందుకొని; ఎటూ ప్రయత్నం ప్రారంభించాం కాబట్టి ప్రారంభంలోనే విరమించుకోవడం అవమానకరంగా వుంటుంది కాబట్టి, సమావేశంలో గౌరవప్రదమైనమార్గం ఒకటి నిర్ణయించబడింది. ఆర్. ఎల్. రెడ్డిగారు పట్టాభిరామన్‌తోను, ఆనం వెంకటరెడ్డిగారు ప్రభుత్వంతోను సంప్రదింపులు జరపవలసినట్టు తీర్మానించారట. ఒక్కమాటలో చెప్పుకోవాలంటే మెడికల్ కాలేజి ప్రయత్నం నీరుగారిపోయిందనే అనుకోవాలి!

మరిచాము; పట్టాభిరామన్‌గారు శ్రీ అల్లాడివాసుదేవన్‌కు వ్రాసినజాబులో, నెల్లూరు కాలేజీ వ్యవహారం బాధ్యత పూర్తిగా ఆయనను తీసుకోవలసిందిగా కోరాడు. పశ్చిమ జర్మనీ సహాయ సహకారాలకు ప్రయత్నిస్తున్నామని, అది సఫలమైతే సంస్థ కార్యకలాపాలకు ఎంతో దోహదకరంగావుండగలదని వెలిబుచ్చారు. అంటే, నెల్లూరుకాలేజి ప్రయత్నంవిషయం ఆయనకు తెలుసుననేఅనుకోవద్దా? ఆర్. ఎల్. రెడ్డిగారికి అట్లా ఎందుకు వ్రాయలేదు? ఏమైనా వాసుదేవన్ మాటలనుబట్టి ఆ ట్రస్టుకు నిధులులేవట.

ముత్తుకూరు చావు– నిజం బయటపడిందా?

జూన్ 4 తేది ముత్తుకూరు పోలిస్ స్టేషన్‌లో సంభవించిన పారంపల్లె వెంకటరమణమ్మ చావుకు సంబంధించి మేజిస్ట్రేటియల్ విచారణ పూర్తయి జిల్లామేజిస్ట్రేటు రిమాండ్కులో, రిపోర్టు ప్రభుత్వానికి పంపబడినట్లు తెలుస్తున్నది. రిపోర్టుమీద ప్రభుత్వ నిర్ణయాన్నిబట్టి తర్వాత చర్య ఆధారపడి వుంటుంది. సాధారణంగా మేజిస్ట్రేటు రిపోర్టును ప్రభుత్వం ఆమోదిస్తుందంటారు.

అసలు రిపోర్టు ప్రభుత్వానికి పోవటంలోనే, అది పోలిసులకు వ్యతిరేకంగా వుంటుందనే అభిప్రాయం ఏర్పడుతుంది. లేకుంటే జిల్లా మేజిస్ట్రేటు యిక్కడే దాన్ని పరిష్కరించివేయవచ్చు.

అనధికారికంగా తెలుస్తున్నదాన్నిబట్టి, వెంకటరమణమ్మ చావుకు సంబంధించి విచారణలో నిజం బయటపడినట్లు తెలుస్తున్నది. అంటే ఇది ఆత్మహత్యగాదు; రక్తహీనంవల్ల సంభవించిన చావేనని ధృవపడినట్టుంది. మేజిస్ట్రేటు తన రిపోర్టులో పోలిసులపై చర్య తీసుకోవలసిందిగా సూచించినట్టు కూడా తెలుస్తున్నది. వెంకటరమణమ్మ నీటిలో మునిగినందువల్లకాని, విషప్రయోగం వల్లకాని చావలేదని పోస్టుమార్టెమ్ రిపోర్టు స్పష్టంగా పేర్కొన్నదట. అవి రెండూ కాకుంటే, అత్యాచారంవల్ల మరణించిందనేకదా అనుకోవాలి! వెంకటరమణమ్మ శవం పోలిస్ స్టేషన్‌బావిలో తేలినప్పుడే వదంతులు దట్టంగా వ్యాపించాయి– కొట్టి, చచ్చిన తర్వాత బావిలోవేశారని. ఆ వదంతిని పోస్టుమార్టెమ్ రిపోర్టు ధృవపరుస్తున్నది.

మేజిస్ట్రేటుముందు సాక్ష్యమిచ్చిన ఆమె భర్త ఆదిశేషయ్య ఆ దొంగతనం రిపోర్టు సందర్భంలోనే లాకప్‌లో వుండిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు భార్య సుబ్బమ్మ, ఏదో కేసు సందర్భంలో నిర్బంధింపబడి వుండిన నిడిగుంటపాళెం గ్రామస్తులిద్దరు– వెంకటరమణమ్మను పొట్టమీద తన్నగా ఆమె గిలగిల తన్నుకొంటూ క్రిందకు వాలిపోవడం తాము చూచామని చెప్పినట్లు–ముత్తుకూరులో పుకారుగావుంది. తనకు రూ 500 లు ఆశచూపి పోలిస్ తననొకమూల నెట్టుకూడా ఆదిశేషయ్య చెప్పాడంటారు. మేజిస్ట్రేట్ విచారణ రహస్యమైనది; రిపోర్టూ రహస్యమైనది. అందువల్ల అధికారికంగా దీనిని ధృవపరచుకొనే అవకాశంలేదు.

వెంకటరమణమ్మ చావు సమయంలో వుండిన పోలిస్‌కానిస్టేబుల్స్ పెక్కుమందిని బదిలీ చేశారట. ఎస్. ఐ. మాత్రం అక్కడే తిష్ఠవేసివున్నాడు. విచారణ సమయంలో నైనా ఆతనిని అక్కడనుండి బదిలీచేయక పోవడం విడ్డూరంగావుంది.

కన్నమ్మ చావు– పోలిస్ అసమర్థత

నెల్లూరు– డక్కరు ఆరుంధతి నర్సింగ్ హోంలో గత 16 తేది జరిగిన బంగారు నగ దొంగతనానికి సంబంధించి కస్టడీలోకి తీసుకోబడి, నేరం ఒప్పుకొని, నగచూపి స్థానమగా 17 తేది రాత్రి 2 గంటప్పుడు పోలిసులే ఆ నర్సింగ్‌హోంకు తీసుకపోబడి, అక్కడే విషం పుచ్చుకొని ఆత్మహత్య చేసుకున్న మేకల కన్నమ్మ చావుకు సంబంధించికూడా మేజిస్ట్రేటియల్ విచారణపూర్తయి రిపోర్టు ప్రభుత్వానికి పంపబడినట్లు తెలుస్తున్నది.

పోలిస్‌ఆసమర్థత ఆమె ఆత్మహత్యకు కారణమని, వాళ్ళు జాగ్రత్తగావుంటే ఆమె మరణించివుండేది కాదని మేజిస్ట్రేటు వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. రాత్రి రెండు గంటలప్పుడు ఆమెను అక్కడకు తీసుక పోవడ మేమిటి? ఆ మె ఎంతహీనపలుకు గురిచేయబడిందో చేయరనేరాన్ని ఒప్పుకుంటుందా? ఆత్మహత్య గావించుకొంటుందా?– మేజిస్ట్రేటియల్ విచారణలో ఈ అంశాలు పరిశీలనకు వచ్చాయో లేదో తెలియదు.

పోలిస్ స్టేషన్‌లోనే బాలిక బలాత్కారం!

7 తేది మధ్యాహ్నం రెండుగంటలప్పుడు నంబర్ 1 పోలిస్ స్టేషన్ సెంట్రి నవాజ్ రసూల్‌ఖాన్, దారినపోతుండిన గాన ఉస్మిసాహేరం అనే 11 ఏండ్ల బాలికను పిలిచి, స్టేషన్ సందులోకి తీసుకపోయి, ఆ అమ్మాయిని కౌగలించుకొని, బలాత్కరించబోగా, ఆ అమ్మాయి అరచింది; దాంతో వదలిపెట్టినాడు. ఆ కానిస్టేబుల్ అప్పుడే సస్పెండు చేయబడి, అరెస్టు గావింపబడి, కేసుపెట్టబడింది.

పోలిస్ కాలంలో నిదినదినవద్యోగులు ఎంత నిర్భయంగా వ్యవహరిస్తున్నారో, ఎంత బరితెగించిపోతున్నారో ఇటీవల వరుసగా జరుగుతున్న సంఘటనలు చాటుతున్నాయి. పోలీసులు ఇంతగా ఎందుకు మానవత్వాన్ని వదిలేస్తున్నారో మరి!

దెసూర్నాడు చిత్రవధ- 23 మంది అరెస్టు

గత 24 తేది జరిగిన యానాది-న్యరెడ్డి రమణయ్య చిత్రవధకు సంబంధించి నేరస్తులందరూ అరెస్టుగావింపబడ్డారు. మొత్తం 23గురు; అందులో గతవారం ప్రకటించిన 16 మందిగాక, ఈ వారం అరెస్టు గావింపబడిన 7 మంది వీరు–

ముత్తుకూరు బుచ్చయ్య, ఉగ్గుమూడి రాధాకృష్ణారెడ్డి, ఉగ్గుమూడి కోదండరామరెడ్డి, ఎల్లా సుబ్బారెడ్డి, దంద్రగిరి మరియదాసు, పానుగటి సుందరయ్య, చేవూరు రాజగోపాలరెడ్డి. వీరికి ఆగస్టు 22 తేదివరకు రిమాండు యివ్వబడిందట.

డాక్టర్ల బదలీలు

వైద్యశాఖ నెల్లూరు డాక్టర్లను పట్టిపూత దులిపివేస్తున్నది. మరో పిల్లల డాక్టరు శ్రీ మండి సత్యనారాయణనుగూడా మార్చింది. డాక్టర్ టి. కోటీశ్వరరావునుకూడా బదిలీ చెయ్యబడ్డారని, మరో ఎనిమిది నెల్లో ఆయన రిటైర్ కానున్నందున బదిలీ ఉత్తరువులను రద్దుచేశారట.

ఇదివరకు బదిలీ అయినవారిలో పిల్లల డాక్టరు శ్రీనివాసులురెడ్డి రామచంద్రారెడ్డి ఈశ్వరరెడ్డిగారలు ఇంకా నెల్లూరు వదలలేదు. శ్రీనివాసులురెడ్డి సెంతిపెట్టి రామమూర్తినగర్‌లోని స్వంతయింటి వాగు చేసుకుంటున్నారు; అంటే మందిరోజులు దూరమునుకొని ఆస్పత్రి నిరాసంనుండి స్వంతయింటికి మారుతాడన్నమాట. సెలవు తర్వాత అక్కడే స్వంతప్రాక్టీసుకోసే స్థిరపడతాడో, పోతాడో తెలియదు.

కంటి డాక్టరు రఘురామరెడ్డిగారు కోర్టులో దావా తీసుకున్నారట. పిల్లల ఆస్పత్రికి డాక్టర్ నరసింహారావు, డాక్టర్ రాజన్‌గార్లను వేశారు.

స్పిన్నింగ్ మిల్లు ఆందోళన

నిరాహారదీక్షల గుడారం నిప్పోనుండి స్పిన్నింగ్‌మిల్లు ముందుకు మారింది. అదు కోర్కెలతో, స్పిన్నింగ్‌మిల్లు కార్మికులు పదిహేను రోజులనుంచి రిలే నిరాహారదీక్షలు సాగిస్తున్నారు. మొన్న ఒక్కరోజు సమ్మె కూడా చేశారు. అన్ని కార్మిక సంఘాలూ ఈ ఆందోళనలో ఐక్యమైనట్లున్నాయి.

మిల్లు ప్రయివేటుదికాదు; సహకార సంస్థ; అంటే ప్రభుత్వానిది నష్టంతో నడుస్తున్నదట; ఇంతవరకు 20 లక్షలు నష్టమట. అందువల్ల ప్రభుత్వం పూను కుంటేనేగాని, ఈ కార్మిక సమస్యకు పరిష్కారం సాధ్యపడకపోవచ్చు. ★

బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతి

ప్రకటన

నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయితి కార్యనిర్వహణాధికారిగారి లేక వారి అనుమతిపొందిన వారిచేగాని, యీ దిగువ వుదహరింపబడిన పనులుచేయుటకు సీల్డుటెండర్లు తే 27—7—77 ది బుధవారం సాయంకాలము 4 గంటలలోగా కోరబడుచున్నవి. ఇతరవివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	వివరము	ఎస్టిమేటు	ధరావత్తు
1)	బొడ్డుదొడ్ల వారివీధిలో పబ్లిక్ బావువద్దనుండి డ్రెయిను.	రూ 1200	రూ 60
2)	శ్రీ వెంకటేశ్వర రైసుమిల్లు వద్దనుండి రేపాల కాలువ వరకు డ్రెయిను.	రూ 5000	రూ 250
3)	పీర్లచావిడి వెనుకవీధిలో డ్రెయిను నిర్మాణం	రూ 2000	రూ 100
4)	పీర్లచావిడివద్ద మెటలురోడ్డు వేయుట	రూ 1000	రూ 50
5)	మల్లిదేవి వంతెనవద్దనుండి మొగల్ కాలేషా యింటివరకు మెటలురోడ్డు	రూ 2300	రూ 115
6)	సబ్‌రిజిష్ట్రారు ఆఫీసు వెనుక బావివద్దనుండి మసీదువరకు డ్రెయిను	రూ 3000	రూ 150
7)	విద్యాసదనంలో వరదయ్య యింటివద్దనుండి రేపాల కాలువ వరకు డ్రెయిను	రూ 4200	రూ 210
8)	విద్యాసదనంలో శంకరరెడ్డి యింటివద్దనుండి రేపాల కాలువ వరకు డ్రెయిను	రూ 3300	రూ 165
9)	రామిరెడ్డి శంకరరెడ్డి యింటివద్దనుండి వి. శ్రీరాములు యింటివరకు డ్రెయిను	రూ 2200	రూ 110
10)	కొత్తకాశీపాళెంలో ఓపను లెట్రిన్ నిర్మాణం	రూ 4700	రూ 235
11)	బొడ్డుదొడ్లవారివీధిలో ఓపను లెట్రిన్ నిర్మాణం	రూ 4700	రూ 235
12)	గాంధినగరు వీధులకు మెటలురోడ్డు వేయుట	రూ 2000	రూ 100
13)	అమ్మిశెట్టి శ్రీరాములు యింటివద్దనుండి దొడ్ల చినబ్బాయిరెడ్డిగారి పొలమువరకు మట్టిరోడ్డు ఫారముచేయుట	రూ 3000	రూ 150
14)	వాటరు సప్లయి ప్లాటుఫారములకు దిమ్మెలు రిపేరుచేయుట	రూ 1000	రూ 50
15)	మంగలిపాళెంలో వాటరుసప్లయి పబ్లిక్ బావు వద్దనుండి పడమరగా పైపులైను విస్తరింప చేయుట	రూ 1000	రూ 50

బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతి
తే 13-7-1977 ది

ఏ. క్రిష్ణయ్య బి. ఏ.
కార్యనిర్వహణాధికారి
గ్రామపంచాయతి, బుచ్చిరెడ్డిపాళెం.

మంచి ఇల్లు అమ్మబడును

నెల్లూరు - మద్రాసు బస్‌స్టాండు ఎదురుగా వహబ్ పేటలో గల మిద్దె ఇల్లు (డోర్ నెం. 23/445) అమ్మబడును.

67 అంకణముల స్థలం - అందులో కట్టబడి క్రింది అంతస్తు 26 1/3, పై అంతస్తు 19 1/2 అంకణములు - మొత్తం 46 అంకణములు.

అన్ని ఆధునిక సౌకర్యాలుకలిగి, అతిప్రధానమైన ప్రదేశంలో వున్నది.

—: వివరాలకు :—

బాక్సు నెం. 262

C/o జమీన్‌రైతు, నెల్లూరు.

మీ కుటుంబ స్నేహితుడు!

విజయ్
VIJAY
ఆటోమేటిక్ ఐరన్లు, స్టోరేజి వాటర్ హీటర్లకు
బాబు ఎలక్ట్రానిక్స్
నెల్లూరు. ఫోన్ 1212

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్ ను వాడిన స్త్రీలు ఎందరో
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద వ్రాయబడిన విలాసమునకు
ఈ కూపన్ ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు ______
విలాసము ______
______ PIN ______

కేసరి కుటీరం ప్రైవేటు లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

రాయవరపు శంకరయ్య అండ్ సన్సు
క్లాత్ మర్చంట్స్ - ఫోన్ : 188
ట్రంకురోడ్డు - నెల్లూరు.
14-7-77 తేది జరిగిన బెనిఫిట్ స్కీము డ్రాలో గెలుపొందినవారు
స్కీము నెం 13 డ్రా నెం 11 గెలుపొందిన వారి నెం 155 ఆర్. తిలక్ గారు, బాలాజి నగరు.
స్కీము నెం 14 డ్రా నెం. 8 గెలుపొందిన వారి నెం 116, సం ద వరం వెంకట్రామయ్య వేముగుంట వీధి
స్కీము నెం 15 డ్రా నెం 7 గెలుపొందిన వారి నెం 116, యం. రాధాదేవిగారు శ్రీ శ్రీ. రామానుజాచార్యులు, దానము వళ్లై వర్కు; మూలపేట.
25-6-77 తేది బెనిఫిట్ డ్రా గెలుపొందినవారు
స్కీము నెం 16 డ్రా నెం 1 గెలుపొందిన వారి నెం 67, సి. వి. రామచంద్రరావు, పెన్నాబిట్ట.
స్కీము నెం 16 డ్రా నెం 2 గెలుపొందిన వారి నెం 141, వి. శ్రీవిద్యాదేవిగారు నెం 16/727. శంకర్నాగహారం,
17 వ గ్రూపు ప్రారంభించినాము వెంటనే సభ్యులుగా చేరండి.

శ్రీ సా. విరన్నాచారి విశ్వబ్రాహ్మణ విద్యానిధి
114, కరణాలవీధి-నెల్లూరు,
ఈ విద్యానిధినుండి ఉచిత విద్యార్థి వేతనములు పొందగోరు నెల్లూరు జిల్లా వాసులగు కాలేజీలలో చదువు విశ్వ బ్రాహ్మణ విద్యార్థులు కార్యాలయమునుండి ఫారములను పొంది తమ దరఖాస్తులు 6-8-77 ది లోపల కార్యదర్శిగారికి చేర్పగోరుచున్నాము.
పుత్తేటి సుబ్రహ్మణ్యాచార్యులు
కార్యదర్శి.

ప్రెస్టీజ్
ప్రెషర్ కుక్కర్లు

బాబు ఎలక్ట్రానిక్సు
కాపువీధి - నెల్లూరు
ఫోన్ : 1212

Dear old students & our well wishers,
You are cordially invited to attend the opening ceremony of our sister institution
"SRI RAVI KALASALA"
On 20th July 1977 between 4 a. m. & 5 a. m. at Mulapet, Nellore.
Yours sincerely
CH. NARASIMHA RAO,
B. COM B. G. L.)
Principal
Sri Ravindra Technical Institute.

కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్

కాపువీధి - నెల్లూరు-524001

వేలం నోటీసు

ఈక్రింది తెలిపినవారు మాబ్యాంకులో నగలు కుదువవుంచి నోటీసులు యిచ్చినను యింతవరకు విడిపించుకొనిపోలేదు. సదరు నగలను 23-7-77తేది శనివారం సాయంత్రం 4 గంటలకు మైబ్యాంకు ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును. వేలంషరతులు బ్యాంకు వేళలలో తెలిసికొనవచ్చును.

కుదువవుంచిన వస్తువుల వివరం

వరుస నెం.	లోన్ తేది	పేరు, విలాసము	నగల వివరం	మొత్తం తూకం	గ్రా. రు. 25/- లెక్కన విలువ	ఇచ్చిన డబ్బు రు:	చెల్లించవలసినది రు.
12/74	10-1-74	ఎం. పాపయ్య నెల్లూరు	రెండుపేట చైను లాకెటు రింగు	126- 2 - 124	3.100-00	2,200-00	2,706-30
580/74	5-9-74	ఎం. తి. మహబూబ్ బాషా నెల్లూరు	గాజులు-1	9	225-00	180-00	184-90
595/74	24-9-74	టి. మునిరామయ్య కాగితాలపూడి	గాజు, డాలరు, వేలి వాచ్	16- 1 - 15	375-00	300-00	328-40
858/74	29-11-74	వి. వి. రత్నం నెల్లూరు	చైను, డాలర్ల చైను	104	2,600-00	2,100-00	3,280-50
865/74	30-11-74	కె. దశరథరామయ్య చెవుపాలెం	గాజులు, ఉంగరాల పాపటబొట్టు	44- 6 - 38	950-00	800-00	1,245-30
866/74	31-11-74	కె. రమణయ్య చెవుపాలెం	గాజు రెండుపేట చైను, నల్లపూసల చైను	79- 2 - 77	1,925-00	1,600-00	2,356-00
889/74	3-12-74	ఎస్. వి. దంపతిరావు నెల్లూరు	రాళ్ల నెక్లెసులు-2	118- 15- 103	2,575-00	2,000-00	3,067-20
995/74	16-12-74	డి. రంగారెడ్డి నెల్లూరు	గాజులు-6	61	1,525-00	1,200-00	1,848-20
1004/74	17-12-74	నూతలపాటి రామిరెడ్డి అల్లూరు	రాళ్లగాజులు-2	40- 5 - 35	875-00	725-00	1,116-20
57/75	22- 1-75	యం. మోహనరావు నెల్లూరు	గాజులు, డాలరు	64- 5 - 59	1,475-00	1200-00	1807-40
147/75	20- 2-75	డి. లక్ష్మయ్య కోవూరు	గాజులు, చైను, ఒడ్డిగ, రింగు	95- 6 - 89	2 225-00	1,400-00	1,469-30
153/75	21- 2-75	వి. బలరామయ్య నెల్లూరు	గాజులు, రాళ్ల లాకెట్టు	33- 4 - 29	725-00	600-00	895-70
160/75	24- 2-75	షేక్ గౌస్ మొహిదీన్ నెల్లూరు	రెండుపేటల చైను, గడియారంపట్టి	70	1,750-00	1,500-00	2,081-00
208/75	4- 3-75	వి. బలరామయ్య నెల్లూరు	డాలరు చైను, గడియారంపట్టి, రింగు	67- 4 - 63	1,575-00	1,300-00	1,918-20
వ్యవసాయము							
17/74	10- 1-74	సిహెచ్. చలమయ్య తూర్పుకంబం	గాజులు	51	1,275-00	900-00	1,608-20
22/74	18- 1-74	సిహెచ్. చలమయ్య తూర్పుకంబం	నల్లపూసలదండ	19- 2 - 17	425-00	300-00	545-50
41/74	29- 1-74	యం. వి. ప్రసాదరావు నెల్లూరు	రెండుపేటల చైను	111- 2 - 109	2,725-00	1,900-00	370-70
50/74	5- 2-74	యం. మోహనరావు నెల్లూరు	గాజులు, చైను, నల్లపూసల లాకెట్టు	55- 4 - 51	1,275-00	900-00	1,601-10
93/74	10- 4-74	యం. వి. ప్రసాదరావు నెల్లూరు	గాజులు, జడబిళ్ల	46- 5 - 41	1,025-00	750-00	1,297-70
112/74	27- 5-74	ఎస్. గోపాలరెడ్డి నెల్లూరు	గాజులు, చైను	47	1,175-00	850-00	1,438-30
173/74	28- 9-74	యం. బ్రహ్మయ్య దగదర్తి	గాజులు, జడబిళ్ల	43- 5 - 38	950-00	750-00	58-40
187/74	4-10-74	ఎస్. గోపాల్ నాయుడు గోనుపల్లి	వడ్డాణం	187	46.75-00	3750-00	5,886-00
205/74	9-12-74	కె. దశరథరామానాయుడు చవటపాలెం	గాజులు-6, చైనులు-2	73	1,825-00	1,500-00	2,302-20

నెల్లూరు, 14.7.77

—మేనేజరు, కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్, నెల్లూరు.

'అడవిరాముడు' దిగ్విజయంతో నిర్మాతలు అడవులమీద పడుతున్నారు!

సినీ కళాకారుల ట్రస్టు

సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వారు "సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ పబ్లిక్ చారిటీస్ ట్రస్ట్" నొకదాన్ని నెలకొల్పారు. దీనికి చిన్నప్ప దేవర్ (అధ్యక్షుడు), శివాజిగణేశన్, అక్కినేని నాగేశ్వరరావు, రాజ్‌కుమార్, ప్రేమ్‌నజీర్, ఆర్. ఎం. వీరప్పన్, వి. కె. రామస్వామి, సుందరరాజన్, ఎం. రామస్వామి ట్రస్టీలుగా ఎన్నికయ్యారు.

ఈ ధర్మసంస్థకు స్టేట్ బ్యాంక్ వారు పది లక్షలరూపాయలు సహాయంగా ఇవ్వగా యిచ్చారు. అ డబ్బుతో, లాభాలు ఆశించకుండా భవనాలు కట్టి ఇచ్చేందుకు ఒక బిల్డింగ్ కంట్రాక్టు సంస్థ ముందుకు వచ్చింది.

అసోసియేషన్‌వారి స్వంత స్థలంలో 1200 మంది పట్టే ఆధునిక నాటకశాల, మేకప్ రూములు, 200 మంది చూసేందుకు వీలుగా ఒక ప్రివ్యూ థియేటర్, లైబ్రరీ, షూటింగ్ హాలు కట్టిస్తారు. ఇవి నాటక ప్రదర్శనలకు అద్దెకిచ్చేటప్పుడు కళాకారులకు వినియోగించుకునేందుకు అవకాశాలుంటాయి. ఒక్కొక్కదాన్ని అద్దెకివ్వడం వల్ల, ఖర్చులన్నీపోను ఏటా లక్షకుపైగా మిగులు కనపడవచ్చునని సంఘంవారు అంచనావేశారు.

ఈ సంఘం తెలుగు, తమిళ, కన్నడ మలయాళ భాషలకు చెందింది. అయితే ఎవ్వరూ తమిళులేదే! తప్పు పనులు చేసిందికూడా తమిళ నటీనటులే!

ప్రతిసంవత్సరం అఖిలభారతస్థాయిలో అన్నిభాషల్లో నాటకపోటీలు నిర్వహించగలమని, ఈ కార్యక్రమం 1978 జనవరినుంచి ప్రారంభమవుతుందని శివాజీ గణేశన్ చెప్పారు.

ఒకనాటి సంఘ సమావేశంలో ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి అయిన ఎం. జి. ఆర్. ను అభినందించేసభ త్వరలో జరగనున్నట్లు శివాజీ గణేశన్ చెప్పారు.

> మా మద్రాసు సినీవిలేఖరి 'శారద'

"అడవి" చిత్రాలు ముమ్మరం

'అడవిరాముడు' చిత్రం విజయవంతమైన తర్వాత అడవిచిత్రాలపై నిర్మాతల దృష్టి పడింది. దేవర్ ఎప్పుడో తమిళ, హిందీ భాషల్లో అట్లాంటి చిత్రాలను నిర్మించి విజయంపొందారు. తెలుగులోకి తమిళ మలయాళ జంగిల్ చిత్రాలు ఇదివరకు డబ్ చేయబడినవి. కాని తెలుగు పరిశ్రమ పట్టిపోలేదు. ఇప్పుడు 'అడవిరాముడు' విజయంతో నాదృష్టి మళ్ళింది. దీనికి సాక్ష్యంగా 'ఎదురులేని రాముడు' చిత్రం, 'అడవిరాణి' చిత్రం వస్తున్నాయి. రెండింటిలోను ఏనుగులు, సింహాలు, పులులు ముఖ్యపాత్రల్ని ధరిస్తాయి. వాటితో పోరాటాలూ ఉన్నాయి.

జైహింద్ సత్యం 'చిత్రకథ'

జైహింద్ సత్యం సుప్రసిద్ధ స్టిల్ ఫొటోగ్రాఫర్. ఆయన అనిల్ ఆర్ట్స్ అనేసంస్థను స్థాపించి తాతినేని రామారావు దర్శకత్వంలో, నాగేశ్వరరావుతో ఒక చిత్రాన్ని సెప్టెంబరులో ప్రారంభించాలనుకొన్నారు. కాని అది వాయిదాపడింది. ఆ కథను తాతినేని రామారావు సమకూర్చారు. అదే కథను విజయ మాధవీ పిక్చర్సువారు జరిగింది. నాగేశ్వరరావు 'వాణిశ్రీ'తో వడ్డే శోభనాద్రిరావు నిర్మిస్తున్న చిత్రంఅదే.

సత్యం మరొక కథను ఎన్నుకుని డిసెంబరులోగాని వచ్చేసంవత్సరారంభంలోగాని చిత్రాన్ని ప్రారంభిస్తారు.

జులై 15 వరకూ కొత్త చిత్రాల్లేవు!

ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ వారు ఢిల్లీలో ఆర్థికమంత్రిని కలిసి ఎక్సయిజు సుంకం వల్ల నిర్మాతలకు కలిగే హానిని తెలియజేశారు. ఆయన సావధానంగా ఆలకించి సమస్యను పరిశీలిస్తామన్నారు. కాబట్టి జులై 15 తేదీలోగా ఎట్లాంటి ఆందోళనలు చేయకూడదని, అంతవరకు కొత్తచిత్రాలను నిలిపివేయాలని నిర్మాతలు తీర్మానించారు.

అనధికారంగా తెలియవచ్చిందేమంటే ఎక్సైజు సుంకాన్ని తీసివేయడంజరగదని, అయితే పదిలక్షల రూపాయలలోపు నిర్మాణవ్యయమయ్యే చిత్రాలకు పన్ను విధింపబడదని తెలుస్తోంది. ఇది జరిగినా, ప్రాంతీయభాషాచిత్రాలు బ్రతుకుతాయి!

చిత్రనిర్మాతలు ఎక్సయిజు లైసెన్సును తీసుకోనవసరంలేదని ఆర్థికమంత్రి చెప్పారట.

మళ్ళీ తండ్రికొడుకులుగా శోభన్‌బాబు!

'శారదాకునగారమ్మాయి' చిత్రంతర్వాత శోభన్‌బాబు మళ్ళీ తండ్రికొడుకులుగా ద్విపాత్రాభినయం చేయలేదు. ఇప్పుడు 'చక్రధారి' నిర్మించిన శ్రీ లక్ష్మీ ఫిలింకంబైన్సువారు రంగులలో ఒక చిత్రాన్ని ఆరంభించారు. ఆచిత్రంలో శోభన్‌బాబు తండ్రికొడుకులుగా నటిస్తున్నారు. తండ్రి ప్రక్కన జమునకు; కొడుకు సరసన దీప హీరోయిన్లుగా నటిస్తారు. ఎస్. డి. లాల్ దర్శకత్వంవహించే ఈ చిత్రంలో ఇంకా గుమ్మడి, రాజబాబు, సత్యనారాయణ, రమాప్రభ తదితరులు నటిస్తున్నారు దీపావళికి ఈచిత్రం విడుదలవుతుంది.

కంటికి కాటుక, ఇంటికి ఇల్లాలు

చిరంజీవి చిత్ర వారి చిత్రం యిది. దర్శకుడు హాస్యనటుడు పద్మనాభం కృష్ణ, రామకృష్ణ, హరనాథ్, జమున, బి. సరోజాదేవి, పద్మనాభంనటిస్తున్న ఈచిత్రం యిప్పటికి తొమ్మిదిరీళ్ళు పూర్తయింది. ఈ నెల 20 తేదినుంచి మళ్ళి షూటింగ్ కార్యక్రమం జరుగుతుంది. ఈనాటి చిత్రం పూర్తిఅయ్యేవరకు ఏకధాటిన పని జరుగుతుందని నిర్మాతలు మహమ్మద్ రంజాన్ అలి, కమాల్ద్దీన్‌లు తెలియజేశారు. ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నది శ్రీ కె. వి. రాఘవరావు.

★

ప్రశ్నోత్తరావళి

ఎస్. కె. హజరత్ — కురిమెర్ల

i) 1974 లో ప్రారంభించబడిన వంశీకృష్ణవారి 'దాక్టరు ఆనంద్' ఏమైంది?

★ ఆప్రయత్నం విరమించుకోబడింది.

ii) వ్యాపారాత్మకమైన తెలుగు కలం తెలుగు చిత్రరంగంలో వికసించక హిందీ చిత్రభానుడికి పొద్దుతిరుగుడు పువ్వుగా పరిణమించడానికి కారణమేమిటి?

★ దానికి నిర్మాతలే బాధ్యులు. రచయితలకు కరువులేదు. సినిమా ఎప్పుడైతే వ్యాపారమైందో అప్పుడే హిందీ చిత్రాలకు యితర భాషా చిత్రాల కథలకు గిరాకీ హెచ్చింది.

ఎండి. ఖాదర్‌హుస్సేన్ — కావలి

మంచితక్క, వైవిధ్యంగలపాత్ర వుంటేనే నటిస్తానని చెప్తూ, పెద్ద పెద్ద సంస్థలు నిర్మించే చిత్రాలలో వెరైటీలేని పాత్రలే ధరిస్తున్న శోభన్‌బాబు తనరేటు తగ్గించుకుంటే మంచిచిత్రాల్లో నటించే అవకాశం లేదంటారా?

★ రేటు తగ్గించుకుంటే మంచిపాత్రలు వస్తాయనే గ్యారంటీలేదు. రేటుతో నిమిత్తం లేకుండానే మంచిపాత్రలను ఎన్నుకోవచ్చు. అయితే చిక్కేమిటంటే నిర్మాతలు ఆయనకు కథను చెప్పేటప్పుడు వింటుంటే పాత్రలన్నీ బాగున్నట్లే ఉంటాయి. కాని తీరా తీసేసమయానికి వాటిరూపాలే మారుతాయి.

కె. ఎస్. మూర్తి — నెల్లూరు

ఏ చిత్రానికిరాని పబ్లిసిటీ 'అడవిరాముడు'కు వచ్చాయంటున్నారు. నిజమేనా?

★ ఇట్లాంటి అనవసర పబ్లిసిటీచేసి ఎక్సయిజ్ సుంకాన్ని నెత్తిన వేసుకోవలసి వచ్చింది నిర్మాతలు!

కె. సాయికుమార్ — నెల్లూరు

అక్కినేని విలన్‌గా నటించిన చిత్రం ఏది? విలన్‌గా ఆయన రాణించగలడా?

★ ఇంతవరకూ నటించలేదు. దాలుక్య పాత్రలో విలన్ లేకపోలేదు. ఆయన విలన్‌గా యింకా బాగా రక్తికట్టించగలరు. నటులకి మనహీరోలు విలన్స్‌గా రక్తికట్టించగలరు!

కె. గురుప్రసాదరావు — కుల్లూరు

పెండలకోనలో నిర్మించబడిన 'కోయపిల్ల' ఏమయింది?

★ నత్తనడకతో ఉంది!

డి. చిన్నవెంకయ్య — తుమ్రావారిపాళెం

రామారావు, నాగేశ్వరరావుగార్ల వయస్సెంత?

★ రామారావుకన్నా మూడు నెలలు చిన్నవాడు నాగేశ్వరరావు.

బి. శ్రీమన్నారాయణ — ఆత్మకూరు

'సిసిమువ్వ'లో అద్భుతంగా డప్పు వాయించిన కళాకారుని పేరేమి?

★ అమృతయ్య, ఏసుదాసుఁ డప్పు వాయించారు. వీరిలో ఏసుదాసు ఆ చిత్రం పూర్తి అయిన తర్వాత మరణించాడు.

బి. గోపాలరావు — సౌత్ మోపూరు

'యమగోల' చిత్రం సాంఘికమా, పౌరాణికమా?

★ సాంఘికంలో పౌరాణికపాత్రలు వచ్చిపోతుంటాయి.

ఎన్. లక్ష్మి — నెల్లూరు

'పాదుకా పట్టాభిషేకం'లో సంగీత భరితమైన పాత్రఏమిటి?

★ సీత.

వై. చంద్రయ్య — మద్రాసు

తెలుగు నేపథ్యగాయకులు పరభాషలో పాటలుపాడేటప్పుడు అయాభాషలు నేర్చుకొంటారా?

★ తెలుగులిపిలోనే రాసుకుంటారు.

> ### ప్రశ్నోత్తరావళి
>
> పాఠకులు ప్రశ్నలను ఈక్రింది చిరునామాకు పంపాలి.
>
> 'శారద'
>
> 9A/2 దొరసామిగ్రామణి వీధి
>
> మద్రాసు 26

సి. వేణుగోపాలరెడ్డి — పెదపుత్తేడు

ఎన్. టి. రామారావు నటించే 'ఎదురీత'కు ఏదైనా హిందీచిత్రం ఆధారమా?

★ 'అమానుష్' హిందీచిత్రం ఆధారం.

బి. రమణరావు — ఇసుకపాళెం

'తూర్పు-పడమర'లో సినారె రాసిన 'శివరంజని'పాటకు, హిందీలో 'కలీకలీ' అనేపాటకు బహుమతులు వచ్చాయట. అంతే అంతకన్నా గొప్పపాటలు లేవనా? 'చెల్లెలి కాపురం'లో 'చరణకింకిణులు', 'గీత్'లో 'అజహునా' అంతకంటే గొప్పవికావా?

★ 'శివరంజని' పాటకు 1976 వ సంవత్సరానికి యిచ్చిన బహుమతి 'చెల్లెలి కాపురం' అంతకుముందే వచ్చిందిగదా!

ఎ. ఎస్. నాగేశ్వరరావు — కావలి

ఫిలిం సొసైటీలు అనబాహుళ్యంలో ఎంతో చైతన్యాన్ని కల్గిస్తూ, వారి అభిరుచులను తీర్చిదిద్దుతూ తమ బాధ్యతను చాలావరకు నెరవేరుస్తున్నాయి మరి అటువంటి సంస్థలకు సినిమా పరిశ్రమనుండి ఎటువంటి ప్రోత్సాహమూ లభించడంలేదు. మీవ్యాఖ్య?

★ ఫిలిం సొసైటీలకు సినిమా నటీనటుల తోడ్పాటును ఏకకంగా మీరాశిస్తున్నా? ఫిలిం సొసైటీలకు అవసరమైన 'ఉత్తమ కళాఖండాలు' చౌకధరలకే లభిస్తున్నాయని తెలుస్తోంది. అయాచిత్ర నిర్మాతలే సొసైటీలకు సరఫరా చేయాలి. కళ్లకు మాత్రమే ఆ చిత్రాలు ఆకర్షిస్తాయి కాబట్టి! ఆ ఉద్యమం ప్రజలలోంచి వస్తేనే సొసైటీ ధ్యేయం నెరవేరుతుంది కాని, మళ్ళీ సినిమావారినుంచి సహాయం ఆశిస్తే అనవసరమైన 'ఆబ్లిగేషన్స్'లో పడిపోతారు!

పి. శివకోటారెడ్డి — మాచర్లవారిపాళెం

'పాతాళభైరవి'లో 'ప్రేమకోసమై' పాడింది వి. జె. వర్మ. మీరు రేలంగి అని సమాధానమిచ్చారు. తప్పేనా?

★ నన్ను 'కరెక్ట్' చేసినందుకు థాంక్స్. రాసి పంపిన తర్వాత నేను చేసిన పొరపాటును గ్రహించాను.

★

అనంతపురం సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

I. A. 1047/76 O. S. 62/65

నారమ్మ — వాది

దండాయుడు మరియు ఇతరులు — ప్రతివాదులు

పై దావాలో ఇండుమూలముగా పదవ ప్రతివాది అయిన శ్రీ ఎస్. నారాయణప్ప, చనిపోయిన తొమ్మిదవ ప్రతివాది శ్రీ ఎస్. రామప్పగారి లీగల్ రిప్రజెంటేటివ్ అయిన ఓబుళమ్మకు, నాగన్న గార్లకు తెలియజేయడమేమనగా పై దావా 5-8-77వ తేది శుక్రవారము నాటికి వాయిదా వేయబడినది. ఆ దినము ఉదయం 11 గంటలకు పై కోర్టువారి ఎదుట మీరు హాజరుకాని, మీ తరఫున ప్లీడరు ద్వారాగాని హాజరుకావలయును. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

— సౌభాగ్య కౌసల్య శాస్త్రి, అడ్వకేటు.

కోవూరు డి. ము. కోర్టులో

E. P. 149/76 Nos 267/75

వదిగిరెడ్డి గోపాలరెడ్డి — డి. హో.

Vs

నాగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి — జె. డి.

జె. డి కాలాకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో తే 25-7-77 ది బహిరంగ వేలము జరుగును.

— షెడ్యూలు —

నెల్లూరు రి. డి. యిలాకా, బుచ్చిరెడ్డి పాళెం స. రి. లో చేరిన కోవూరుతాలూకా సిద్ధీపురం గ్రామములో జె. డి. కి హక్కు అనుభవంగల మాగాణిభూమి వివరము —

సర్వేనెం	విస్తీర్ణము	హెక్టారులు
385/1	య 3-38 టు	1.368
417/1	య 0-87 టు	0.352
	య 4-25-టు	1.720 హె

వాది క్రయం : రూ 25000.00

అమీనా క్రయం : రూ 30000-00

— కలిశి కోదండరామిరెడ్డి, వాది అడ్వకేటు

కావలి సబ్ కోర్టులో

E. P. 56/76 O. S. 40/64

పేటేటి వెంకయ్య — వాది

షేకు మీరాసాహెబు — ప్రతివాది

ఈ క్రింది షెడ్యూలు ఆస్తులు స్థిరాస్తి కావలి సబ్‌కోర్టువద్ద తే 26-7-77 దిన బహిరంగమైన వేలం వేయబడును

1) నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా, అల్లూరు సబ్‌రిజిస్ట్రారులో చేరిన తలమంచి గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవంగల సర్వే నెంబరు 628 కొరు మాగాణి య 3-69 టు (1-4943.44) హె. వదరపు మిటర్లు. వాది ధర: రు 9000-00

అమీనా ధర : రు 12915-00

2) సర్వే నెం 643 రు కోయమాగాణి య 2-47 టు (0-9996.2) చ. మీటర్లు. వాది క్రయం 6000-00 అమీనా క్రయం రు 9880-00 సదరు భూమిలో య 1-00 భూమి తే 1-7-61 వ సాధి - ఫ్ సకడసాహేగం పేట దాన సెటిల్మెంటు య 1-00 భూమి 17-7-67 తేదీ షేకు మాంబాని గం పేరిట దాన సెటిల్‌మెంటున్నా ప్రతివాది వ్రాసి రిజిష్టరు చేసియున్నాడు: సదరు పత్రదినములు రెండు నామకార్థమని వాది చెప్పుచున్నాడు.

3) సర్వే నెం 627 రు కోయమాగాణి య 5-94 టు (2-4'38.05) హె. వదరపు మీటర్లు. వాదిక్రయం రు 16000-00 అమీనా క్రయం రు 24730-00 లు.

— యం. కృష్ణమూర్తి, వాది అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

రాష్ట్రపతి

జాలా మార్చుకొనె
వేషమును, కాంగిరేసు పార్టీనుండి,
దుర్భైన్యముర నీలం
దొర పాత్రుడు పెద్దగాలివ్వ దొంకి.రెడ్డి

తెలియ జాతగల్ల చెప్పాను తొళ్ళమ్మ
నీ మార్గ! నేను నమ గూర్చి
వ్రతిట్టారాళ, ప్రేమెంటు యోగమ్ము
వుంది నీకుందు ముందుగానె.

మనము కలము రెండె మాటొస్తె యానొటి
తొంగుకేరు, రావశంగు నవ కి
రెడ్డి! రష్ట్రపతిగ రొష్టహాజిక్కన్న
యున్నకుంది, కటికి యెది బూంది?

ఈనా కాలువు తీరద్యోగ మిమర్శ
పూవగాటి నీకు తోడునుంట
పేకరి తిర్లి నిద్రౌదాన్యార్జా
వుంచిపోత రాలం తి చెలెంత!

పాకిస్థాన్ భుట్టో

కాలము పోంద, చేతని
లీలలు చతుర్యతమ్ము లెక్కంబంగా
తూము, రంగులరాటము
పోలికరాష్ట్రపతి ఇదిత పోకినాష్టి!

భిక్షగాడు తర్వాత ఇజినరాను,
వాటయోగ, మౌను వట్టకాను,
మిత్రు కల్లనెగును, మేధావి జతదాను
ప్రతిది తారుమారు ప్రకృతితం!

పాకిస్తాను ప్రభువు పాద్యావు మేధావి,
రాంటియనేత్ర రామరావు!
తెర్దాబైము. భట్టో చెయిసాం పాలాయె
బంధితుడాయె బ్రహ్మరాలు!

ఎగిరెగిరి గంతులేయుకు
తగు ది తగదనకపోకు తప్పనాన్న, నీ
దగు వదలి వదరు రెడు
తగమంతుకు గ్లురావు భాయి తెలుసుకో?

ఆచార్య రంగ

గడ్డామెల్ల కాని గడ్నూ సు ఆదార్య
రంగ తాను శక్తి రాజ సభకు
నదు రౌతతంట దంకెగరేతాను
పుల్ఫపోయ్య తానెదుటికినాను.

రైతుబాంధవుండు రంగన్న కేంద్రంలో
వుదంగిరిల్ల ప్రదుమున్నట్టు
నాద కుల్లా నేదు నాకంటిగవళ్ల
అంతటోడు, రైతు ఇద్దిరాట!

కవి కవిత

అందివుచ్చుకొ టి అదాంపట్టాన్న
కొడ్రెసాయమం రె. దూడదూడ
మచ్చలాయె తానుమూర్తి! సిదౌబాబి
వాటి ఇటోకమెట్టు తెనెట్టు!

తలపుల తొలకరి

కంపుంతా కరి దూకా
వు కలెత్తెకను పూవ్వపువ్యాము యాలా
ఫరి ఎంచెనో సుధాకర!
కలముతీరు తోరు యారా! కలకండేరా!

ఆడపోలీసు

ఏకను-దివన్ని యూంటదపోలీసు
పాడ పీక కంట్రొదూడరాల
కాటిగుడ్డ సి కసరత్తు చేస్తుంటె,
వళ్లి, బొమ్మదొంక దిన్నరోళ!

చెయ్యదగినరాల్ను శేస్తె నేర్దన్ను,
కారిక్కరేస్తె కాదటన్ను,
పోలిసోరి వటికి స్త్రీం అప్పలుగారు
మాటకు వారిమందలేరు.

అయ్యయ్యో! ఆడపిల్లలు
రెయ్యపవలు చిరుగుడుమంటె రెస్టడీసుకో
కయ్యాలకడ వుగ్గం
పొగ్గ యేదో వాళ దాన్ని బోతురూ! ★

పట్టుపరిశ్రమ

మేలి మేలుకనైన పూర్ యం. యస్.
మల్బరి మొక్కలు నరసమైన ధరలకు
లభించును. కావలసినవారు యీ క్రింది
అడ్రసుకు సంప్రదించ వలసినది.
: యస్. శ్రీరామచౌదరి
(నెల్లూరు కాంతారావు యింటి ఎదురుగా)
నెం 15/9 సంతేపాకుపేట
నెల్లూరు.

In the Court of the
Subordinate Judge,
Cuddapah

E. P 86 of 71 O S. 34 of 62
Sri Lakshmi Narayana trading company, Adhoni
—Petitioner (D. H)
1. K. Bim Raj —Respondent (J D)
2. Naruhala Mysooraiah having died his Lr. Rs wife N. Anleammm —Surieat

—ప్రకటన—

పైన ఉదహలో షూటి తాలూకు యీ దిగువ షెడ్యూలులో చూపిన ఆస్తి 25-7-77 తేది పగటి 11 గంటలకు యీ కోర్టువారియెదుట బహిరంగముగా వేలము వేయబడును. గనుక నవాలుదార్లు నవాలు చేసుకోవచ్చును.

—షెడ్యూలు—

1) కడపతాలూకు దిన్నె పాకపొలంలో డ్రైల్యాండ్ యస్. నెంబరు 76/ఎ-8 యం 0-93 సెంట్లు భూమి [తూ] ఆద్దిల్ జబ్బార్ భూమి [ప] టి. సుబ్బారసయ్య భూమి. [ఉ] సుబ్బయ్య భూమి, [ద] స్మశానం. మతింపు రు 8600-00

2) డ్రై ల్యాండ్ యస్. నెం 76/ఎ-8 యం 0-09 సెంట్లు భూమి [తూ] ఆద్దిల్ గఫూరు భూమి [ప] టి. సుబ్బనరసయ్య భూమి [ఉ] బాలయ్యనాయుడు భూమి [ద] కరణం నారాయణ సుబ్బయ్యగార్ల భూమి. మతింపు క్రయం: రు 1800-00

— టి. రాఘవేంద్రరావు,
డి. ప్లీ. కడప అర్బనెటు

జమీన్‌రైతు తొలిసంపుటాలలో....

(2వ పేజీతరువాయి)

తోటకు కావలా కాయుటకు వేంకటరామయ్య
ఉమగ బొబ్బిలి రాజాగారు వెంకటగిరి
కుమారరాజాగారు త్వరలో పొగమొద
నెక్కనున్నారు. అన్ని పాక్కలనుభవించు
చున్న జమీందారులే ఇట్టి ఆందోళనను గన
బడుచుండ వెలుతురనేవారని రైతుల
పక్షుగాపించుకొనుట శుభదినము.
కావున తెలివి గల వోటిమాటలకు రైతు
లెన్నటను బ్రతికె దశ వెంకటగిరి సభలకు
విచ్చేసి మహాప్రభువు రాంటొరత వారి
మహాగారు తీర్చనున్నా కాబట్టి జయప్రద
మగ జరిపెదరని తలచుచున్నాము. కష్ట
నష్టములకోర్చి ఆ దోర్పాకాను తో
కేటాయింపబడి కార్యాచరణయందు కష్టపడు
చున్న కటికనేని సోదరులను ప్యాదయ
పూర్వకముగ అభినందించుచున్నాము"
జిల్లాలో ఇంత ప్రచారాన్ని కల్గించిన
ఈ సభల విశేషాలగూర్చి వైవారం. ★

1937 తొలి మంత్రివర్గం

గవర్నరుగారికి స్వయముగ 10-30 గంటలకు అందజేసిరి. అప్పుడు తొలి మంత్రులు కుమారరాజా మత్తయ్యశెట్టి యారు, ఆర్. ఎం. పాలట్, పి. ఖలీఫుల్లా సాహెబు, ఎం. సి. రాజాగారలు రెడ్డి నాయుడుగారి వెంటనుండిరి. వీరందరు తర్వాత రొక్కరు రాష్ట్రపు సంపాదకులు కాబోయిరి".

—ఇదీ జస్టిస్‌పార్టీ మంత్రివర్గపు కట్టడిపై చరిత్ర. 1920 డిసెంబరు 17 తేది సర్ ఆయులు ఒంటెడ్డిచూర్ ప్రధానమంత్రిగా మద్రాసులో జస్టిస్ పార్టీ మంత్రివర్గం ఏర్పడింది. తర్వాత అనెనొంకే ఆయన రాజీనామా చేయగా, పానగల్లు రాజా ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత బొబ్బిలి రాజాగారు ముఖ్యమంత్రి అయ్యి, 1937 ఏప్రిల్ 1 తేదీ రాజీనామా చేశారు. అప్పట్నుంచి కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడే దాకా కె. వి. రెడ్డినాయుడు తాత్కాలిక ముఖ్యమంత్రిగా ఉన్నారు. అది జస్టిసు పార్టీ అధికారయోగం. ఇక మళ్ళీ 'జమీన్‌రైతు' వార్తాకథనం చదవండి—

"గవర్నరుగారు వీరి రాజీనామా నంగీకరించి కాంగ్రెసు నాయకుడగు సి. రాజగోపాలాచారిగారికి మంత్రివర్గ నియామకమునకై ఆహ్వానము పంపిరి. రాజగోపాలాచారి 12 గంటల మీదట వల్లెవుప్పముకలనుండు ఖద్దరటోపి, వస్త్ర, అంగవస్త్రము ధరించి, త్రివర్ణజాతీయ పతాకము ఎగురుచున్న మోటారులో వెళ్ళి గవర్నరుగారిని దర్శించి తన మంత్రివర్గమును తెలిపిరి. 1-30 గంటలకు ప్రభుత్వ భవనమునుండి రాజాజీ వెడలెను సాయంత్రము 6 గంటలకు మరల తన మంత్రులతోకూడా ప్రభుత్వ భవనమునకు వెళ్ళి రాజభక్తి ప్రమాణము స్వీకరించిరి.

"14 తేదీ సభ్యుల రాజభక్తి ప్రమాణము చేపాకులో సముద్రతీరాన వున్న పూర్వపు సెనేటు భవనంలో జరిగింది. అసెంబ్లీసభ్యులు మొత్తం 215 మందిలో 206 మంది వచ్చిరి. 159 మంది కాంగ్రెసు సభ్యులందరు ఖద్దరు టోపీలు ధరించివచ్చిరి. కొందరు తమ ఖద్దరు టోపీలకు త్రివర్ణ బండాలను తగిలించుకొనిరి. 11 గంటలకు సగ్గా తాత్కాలిక స్పీకరు సర్ బి. ఎ. రైట్‌గారు రాజభక్తి ప్రమాణము గైకొని అధ్యక్షస్థానమాక్రమించిరి. తరువాత సభ్యులు ఒక్కొక్కసారి ఆరేసి మంది వంతున వెళ్ళి రాజభక్తి ప్రమాణము గైగొనిరి. ఈ తతంగము 12-15 గంటలకు పూర్తికాగా నాటి సభను మరునటి రోజుకు వాయిదావేసిరి......"

బులుసు సాంబమూర్తిగారు స్పీకరు అయినా ఎప్పటిలాగే దొక్క లేకుండా అధ్యక్షస్థానం అలంకరించడం అప్పుడు గడ్డూరంగా కనబడవచ్చునని, అప్పుడు సాంబమూర్తిని తెలిసినవారెవ్వరూ అదొక వింతగా భావించలేదు. మంత్రులు ప్రతి రోజూ 9 గంటలకే ఆఫీసుకు వెళ్లారని; ఎక్కడా ఎవ్వరూ సన్మానాలు స్వీకరించరని; తమ ఇబ్బందులను తెలియజేసుకొనుటకు వచ్చే ప్రజలను కలుసుకొని వారి నివేదనలు స్వీకరిస్తారని 'జమీన్‌రైతు' వ్రాసింది.

ఐతే మంత్రివర్గ నిర్మాణంలో అసంతృప్తులు వగైరాలు అప్పుడూ ఉండేవి. మంత్రుల నియామకంలో ఆంధ్రులకు న్యాయం జరగలేదన్న అసంతృప్తి ఉండింది. పైగా "రాయలసీమకు ఒక్క పార్లమెంటరీ పదవైనా లభించక పోవడం విచారకరం. (కడప) కోటిరెడ్డిగారికిసరిని అసంతృప్తి కలిగినది. కోటిరెడ్డిగారు చాలా అనుభవజ్ఞుడు. చాలా విషయాలు వని

[3వ పేజీ తరువాయి]

చేసినవాడు. కాని వెనుకటి చరిత్ర మాసిపోనికారణమే కోటిరెడ్డిగారి వెనుక పడవేసింది. గోపాలరెడ్డి కోటిరెడ్డిగార్ల మధ్య మీమాంస వచ్చినప్పుడు గోపాలరెడ్డిగారు సెంక్షను తప్పనిసరి. విద్యార్థిగా ప్రిన్సిపాల్సులు బహిష్కరించినాడు; తరుణవయస్కుడుగా మూడుమార్లు జైలుశిక్షల్లో దూరినాడు; యువకుడుగా ఈ రాష్ట్రమైన అతిశ్రేష్ఠమైన కౌన్సిల్ అధ్యక్షుడు (బెజవాడ) రావచంద్రారెడ్డి గారిని పడగొట్టాడు విద్యాధికుడు, యోగ్యుడు, త్యాగి. ఇట్టి గోపాలరెడ్డిగారి నియామకం ఎవరుకాద దాడు? హిందూదేశ మొత్తానికి ఇంతటి తరుణవయస్కుడు మంత్రిపదవిని చేపట్టడం మరెక్కడా జరగని అపూర్వ దృశ్యం. వీరికొసగిన స్థానికస్వపరిపాలనా శాఖ చాలా పెద్దది. రెడ్డిగారి భావిచరిత్రను దిద్ది దగల అపూర్వవకాశం..." అని 'జమీన్‌రైతు' సంపాదకీయం రాసింది.

ఇక మంత్రివర్గ నిర్మాణ వ్యవహారం మీద 'దీక్ష గుప్తుడు' కొన్ని చెణుకులు చూడండి—

"సాంబమూర్తిగారి అధ్యక్ష నియోగానంతృప్తిని ఆంధ్రదేశం వృద్ధ తపస్విపై కటువ్యర్థ్యమవుతుం ముఖతా వెల్లడించి చెరిత్రకొంది. రాజాజీ! ఇది మింగరాని మల్లయుద్దో యేమో!"

"హరిజన మంత్రిత్వానికి ఆంధ్ర ఎల్. ఎల్. బిలు, బి ఏలు ఉండగా నాలుగో స్థానం గ్రామ్యయే బు రవణదూక్ మునుస్వామి పిళ్లెగార్ని పూజించాల్సిన అవసరమేమొచ్చిందో?"

"అప్పర్ ఛేంబర్ (కౌన్సిల్) లో నిలవున్న నామినేటన్న రెటిం తమిళనాయకులు డాక్టరు రాజన్, హిందూపత్రిక సంపాదకులు శ్రీనివాసన్ గార్లకే ప్రసాదించడంలో ఆంధ్రుల సహనాన్ని నిరూపించడానికి చేసిన వరిక్షే నంటారు ఖావయ్యగారు"

"ఆంధ్రులకు మూడు మంత్రిత్వాలు, అరవ తమిళ సోదరులకు ఏడు మంత్రిత్వాలు పంచడంలో దేవదానవులకు సమదృష్టితో అమృతం పంచిన శ్రీ మహావిష్ణువును మరపిస్తునారు రాజాజీ అంటారు అగ్రికల్చరల్ ఎక్స్‌పర్టు చంద్రమౌళీశ్వరరావు."

"ఆజాగళస్తనాలకంటే నిరుపయోగమైన డెప్టీస్పీకరుద్యోగాన్ని అవంతమ్మ'కిచ్చి ఆడ స్త్రీలోకాన్ని ఆనందంలో ముంచారు పార్టీ లీడరంటుంది ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగారు."

"కాదుకు మంత్రిత్వం యిస్తేమాత్రం, అప్పుడు మునిసిపాలిటీల్లో (అప్పర్‌ఛేంబరు) ప్రెసిడెంటు నివ్వగూడదా అంటారు ఆశాపాశాల తెగగోసి కాటికాల్చు వాదుకొన్న ఆంధ్రశాస్త్రా-దోరనా వృద్ధ సింహాం లోగయ్యపంతులు"(వి.వి. గిరిగారితండ్రి).

"జైలుకు పోయిందేమాత్రం లిమదాన్ని తృణీకరించి అమ్మదగ్గ కృష్ణారావుపంతులు చేయలేనంత త్యాగంచేస్తినే నాకెందుకు వృద్ధ ప్రెసిడెంటువదవ్వ గూడదని అయిచ్చిన వైస్‌ప్రెసిడెంటు గిరిని కాలదన్ని పార్టీకుండి లేచిపోయ్యారు, ఆంగ్లెయేళ్ళ కొడుకును గోల్పోయిన బుఖారిస్కారవట్టి నిర్మాత రామలింగంశెట్టి యర్."

"రాజాజీ ఆశ్రమానికి తవ్విచ్చి స్నేహాన్ని సంపాయించుకున్న త్యాగం కంటే నాతోపాటు గడ్డికర్చూత త్యాగం చేసిన డాక్టరు సుబ్బరాయకుకు మంత్రిత్వం యిచ్చినప్పుడు నాకెందుకివ్వకూడదంటారు రాయలసీమ రాజకారణమే దండును నడిపినగూడా నిర్ధనబోరదుర్గా క్రింగి కుడిలిన కానవహర రాజకీయ మునిపి నిర్దారి కోటిరెడ్డిగారు".

"మంత్రిత్వాల్లో సమానత్వం దూవ లేకపోయినా కార్యదర్శిత్వాల్లో నైనా పరి సమానత్వం ప్రసాదించకూడదా అంటారు అంతర్గత్యంగా అభావనా చిరస్మృతో కూర్మయ్య ఎల్. ఎల్. బి. గారు".

"తొల్త కార్యదర్శిత్వం 'దూళ్ నా కొద్ద' న్నా రామలింగం చెట్టియా! మాసిరి ఆ కాస్తా కూడా పోతు: జీమోరాబాబు అని దివరకు, ఎట్టకేలకు, బలవంత మాఘస్నానంగా అంగీకరించి 10 లో నాలుగన్నా ఆంధ్రులకు దక్కినది సెక్రెటరీషిప్పు లని పించారు ముక్యాలమిత్రుడు కాశేశ్వరరావు పంతులు".

"కులం కమ్మచౌదరి. కార్య దర్శి నాయుడు, పేరు బాపినత్యం (బాపినీడు). ఉద్యోగం హరిజనసేవా సంఘ సెక్రెటరీ — ఇన్ని మాదిరి లోలు మంత్రిత్వం దక్కిదాన్ని, వీరికి స్తే పి కమ్యూనిటీం తృప్తిపడదినట్లా అనే కథ పూర్వకాలో-అయితే ఎక్కడగూడా హరిజనమంత్రి కార్యదర్శిత్వమే దొరకడం వల్ల అసంతృప్తి ఏలాంటి అవకాశంలేదంటారు గోపాలయ్య కొప్పూరుకి ల్లా బోర్డు సీటుకు నిలవబోయ్యే హరిజన శేషారెడ్డి"

—ఈవిధంగా ప్రారంభమయింది నలభయ్యేళ్ళనాడు కాంగ్రెసు ఉద్యోగపర్వం. దాని మిగిపు ఎట్లాజరిగిందీ ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. మనం చూస్తున్న చరిత్రే అది.

1937 మంత్రివర్గంలో మంత్రులుగా ఉండినవారిలో ఇప్పుడు సజీవులుగావున్న వారు గోపాలరెడ్డిగారు, గిరిగారు. మరొక విశేషం - ఈనాటి ప్రధాని మొరార్జీ దేశాయి ఆనాటి బొంబాయి మంత్రివర్గంలో ఒక మంత్రి. ★

పంచాంగం

నిజాషాఢమ్

జూలై 17 తేది మొదలు ఆగస్టు 14 తేది వరకు నిజాషాఢమ్.

కాలమానము

ఇందు కుజ చలనం, కన్యస్తము, రవి బుధ శనులు జలనాడీ సంచారం. ఇది వర్షయోగములేగావ, యీమాసం వర్షం కురియనున్నది.

ధరలు

ధరలు కొద్దిగ తగ్గువల

పుష్యమికార్తె

జూలై 20 తేది ఉ. 6-43 గంటలకు పుష్యమికార్తె ప్రవేశం.

జూలై తిథులు

16 శని	అమావాశ్య	మ. 1-07గం.వ.
17 ఆది	నిజాషాఢ శుద్ధ పాడ్యమి	మ. 2-15గం.వ.
18 సోమ	విదియ	మ. 2-52 ,,
19 మంగళ	తదియ	మ. 2-58 ,,
20 బుధ	చవితి	మ. 2-33 ,,
21 గురు	పంచమి	మ. 1-35 ,,
22 శుక్ర	షష్ఠి	మ. 12-17 ,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి. ★

తెలుగు సాహిత్యంలో స్త్రీ

(4 వ పేజీ కొరవ)

నండూరివారి 'కన్యక'ను పట్టుమనే రాళ్ళసరిపిల్లలూరి ఇమను పట్టుకోకే, ఆడిష్ట వయస్సుగో తాను ఆమంత్రి కాదోతూ ఆడిన మాటలు స్త్రీకోకం గ్యా దర్పణం.

'పట్టమేకేరాజ! బరిమని
పట్టవలెనా?' —అని రాళ్ళగ్రహించింది,
తాను ఆగ్రసుందరం ముందు నిలబడి

'పట్టమేలే రాజబుజలే ,
రాజులే ప్రైవమువరమో?
పరమసుందరు లీ భూమి మీ
లేలు కాగదొరా?'

అని తనవట్టూ ఉన్న అన్నా ఆడుతు తుంది.

'పట్టుగజలే పట్టబిరిని
పట్టలోకే తా లో ఆ
పట్టవంటిమింగ సివాళ
పట్టమేలే రాజు(ఆ!
'పట్టుమేలే రాజవైతే
పట్టు వనివు' డనుచు గవ్యక
యిట్టుయిట్టిన నుటలోనికి
మట్టి తాజటమెన్
పట్టమేలే రాజగ్వం
మట్టిగలిపెనే.....

గత్యంతరంలేక అత్యాచారి శీపుకో వలసివచ్చిన దుర్భార్యైన రాజు ఎవరు ఎవ్వరూ పోరు ఎత్తలేని దశలో ఎంత వివేకంగా సవాలుచేసిన కన్యక పోతి పట్టాన్ని చే ఇది పాత్రకథ.

స్త్రీ సాహసంగా బ్రతుకుతున్న అన్యాయాకు స్పందించి, వివాహవ్యవస్థ స్త్రీని వంచించి చేస్తోందని స్త్రీ కాని మేం కాని తిరుగుబాటు సి, దానిపక్షంకన్నా ఎవ్వలబడితనం మే సి గుణకొటి పెంకరు దలం తన రచనల్లో నివ్వలు కుపింది, పెనుమంటలు రగిలించాడు. స్త్రీ గుంది వటిపిలం గుంది విపరీతంగా మధనపడి కలంతో సమాజ మీద విరుచుకపడ్డాడు. ఆయనలోని విపరీతమైన ఆవేశం, చిత్ర శుద్ధి సూపైన వాడికలం యువకరాన్ని ప్రక్షణంలా హోరెత్తిస్తే ఆయన రచన లోని అరాచకత్వం పాత సమాజంలని కుళ్ళు కూనేందుకు పాక్షికంగానైనా పని కొచ్చింది. అయితే చంపాత్ర ఆవేశమే గాని ఆలోచన తక్కువ. ఈ పంకెర్లు తెచుకొని ఏ ఉదయభానుందర్శిదారో, ఎలాంటి స్వేచ్ఛా ప్రపంచంలో ఆడుగు పెడ్తారో తెలీక అరాచకత్వంలో అడుగు పెడతారు.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి స్త్రీ పాత్రలు సమాజంలో ధైర్యంగా మసల గల్గిన సజీవమూర్తులు. తమకేమి కావాలో గ్రహించి వాటిని సాధించగల్గిన ఆలోచనా పరులైన మహిళలు అయన 'రాజరాజు'లో విక్రాంగి సారంగధరుడిని 'పెనిమిటి వవుతావని అశవడి యిక్కడికొస్తే కనీసం కొడుకువయినా కాలేపోయావ'ని నిలేసిన దృశ్యం మరువురాదు.

డా॥ శ్రీదేవిగారి 'కలాతీత వ్యక్తులు'లో ఇందిర, కల్యాణి యువతరం ప్రతినిధులు. చదువులు, ఉద్యోగాలలో ఆడపిల్లలు సమాజంలో ఎదుర్కొనే సమస్యలను తామే పరిష్కరించుకొనేటంత పక్కగా చిత్రించారామె.

మహీధర రామమోహనరావుగారి 'చక్రవంతి', 'స్వయంవరం' కూడా ఈ కోవకు చెందినవే– వ్యక్తిత్వంగల యీ స్త్రీ పాత్రలు నవచైతన్యంతో, మారుతున్న విలువలలో సామాజిక దురాచారాలకు అడ్డుగానిలబడి తమ జీవితాలను కొత్తబాటకు మలుపుతిప్పుతాయి. 'స్వయంవరం'లో ఒక పాత్ర అంటాడు: 'ఆ తరం పూర్వం ఆడపిల్లలదుస్థితులు, ఉద్యోగాలు, పెళ్ళిళ్ళ గురించి మన మధ్యలో ఇప్పుడిప్పుడే చాలామంది ఆలోచిస్తున్నారు, ఆ ఆలోచనలు పెళ్ళిళ్ళ దాకా వచ్చాయి. ఆ ఆలోచనలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. ఎందుకంటే ఈ సమస్య చాలా సిరుంక ప్రధానంగా సామాజిక సమస్యగా, ఆర్థిక, మానసిక వైజ్ఞానిక, సాహిత్య, సాంస్కృతిక దృక్పథాలతో సృష్టించాయి. రాజకాండ 'రక్తాభిషేకం'లో ముఖ్యులు కల్ల కాలు లతికే వైశ్యపాత్ర, తరవాత్తే ముఖ్యులుల్ల ధారవర్యంగాతప్పి మకొని స్త్రీ లాటి అమాయకత్వమను సమాజ పన్నిన విషమవలయంలోంది ఒడువుగా తప్పి బయట్టన నెలా తా ఐ. రాజకాండ 'సోపులొస్తున్నాయి జాగ్రత్త'లో బచ్చ య్యదు తన జీవితం నాశనంచేసిన రాజ యోగి, అతనికాబోయేభార్యని తనరుద్రకళ రూపంలో, ప్రకాశలతో ప్రళయరయం కర పర్జన్య గర్జన్యంతో తత్తుంయలు

ఈనవం చెందాలంటే ఉంటుంది. ఎందుకో ఈనవం రావసిరుంక ప్రధానం రాజకాం సిమైర పాఠిక, రాజీయ వైజ్ఞానిక గొప్ప వ్యక్తిత్వం మూరలసిస్తుంది చే కాశం, ఓ ఒక తెలుగు ఎంబడుయుకు వెలుగు రేఖ లా దారం. అంతే, ఆధునిక్కి మూమ్మిస్తే ఆదే పాతకథ స్త్రీ మాస్తిపరిష్కరు సిర్మరి చెయమోసి బకుయు వెళ్ళ రాస్తునా అప్పుడైన ఆధునిక వైక్ తో ఎన స్యంలు పరిష్కరించు ఉంటాయి.

అందుకే ఇన్ని మహిళరగతి మహిళ నాటకాలు వస్తున్నాయి.

అట్టడుగు స్త్రీ వైశ్యాన్ని. వారిదైర్య ధీరాలు ప్రతిబింబించే పాత్రలు రావ లసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. గొప్ప వ్యక్తిత్వం మూరలసిస్తుంది చే కాశం, ఓ ఒక తెలుగు ఎంబడుయుకు వెలుగు రేఖ లా దారం. అంతే, ఆధునిక్కి మూమ్మిస్తే ఆదే పాతకథ స్త్రీ మాస్తిపరిష్కరు సిర్మరి చెయమోసి బకుయు వెళ్ళ రాస్తునా అప్పుడైన ఆధునిక వైక్ తో ఎన స్యంలు పరిష్కరించు ఉంటాయి.

అంతే ఇన్ని మహిళరగతి మహిళ నాటకాలు వస్తున్నాయి.

అట్టడుగు స్త్రీ వైశ్యాన్ని. వారిదైర్య ధీరాలు ప్రతిబింబించే పాత్రలు రావ లసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎందుకో ఈనవం రావసిరుంక ప్రధానం రాజకాం సిమైర పాఠిక, రాజీయ వైజ్ఞానిక,

సమోధ్యతలు (మొదటిపేజీకొరవ)

అగ్రుడుగా కనబడతాయి. లోకాంక్ష అర్హులు దగ్గ వుతున్నాకే, స్థిరమైన లుగా నిలబడా కార్యరంగ పీఠ మూడు పదుల సంవత్సరాల రాజకీయ జీవితంగా మారిపోవడం జరిగింది. అందుకే కాలం తోపాటు ధర్మం, విలువలు మారుతాయి అంటారు.

మరి విచిత్రంగా అన్ని పార్టీలు నీలం సంజీవరెడ్డి అభ్యర్థి కావడంతో మన రాష్ట్ర రాజకీయాలలో కూడా దాని ప్రభావం పడింది. మొదటి ముఖ్యమంత్రి వెంగళరావు నాయకత్వాన సంజీవ రెడ్డి హైదరాబాదు సందర్శనకు చేసిన స్వాగత సభావేదిక.

సంజీవరెడ్డి రాష్ట్రపతిగా కే ప్రధానమంత్రి మాదిరి పరిపాలనా వ్యవహారాలు చూడా ఉన్నది వ్యక్తిత్వం. అయినా ఆయన రాజకీయ రంగమునుండా మరియొకరి ప్రవేశమునకు దారి! ఎగుడుదిగుడు రాజకీయ జీవితంలో అరితేరిన వ్యక్తిగా ఆయన రాష్ట్రాన్ని పరిపాలించి కొత్త ప్రణాళికలను ఏర్పరచడానికి దోహదం చేస్తుందని రాజకీయాలు భావిస్తున్నాయి.

ఈ నూతన వాతావరణంలో ఎన్నాళ్ళ క్రిందటో రావల్సిన రాష్ట్ర ఐక్యత సహృదయతం ఆదర్శంగాను ఈసారి వచ్చింది అను భవం వచ్చారు పార్టీ మెంబర్షిప్ అయిన. జాతీయ రాజకీయాలలో మార్పు దీనికి కారణం.

ప్రపంచంలో ఎంత ఉన్నతుడయినా రంగాగారికి సరితూగు కాంగ్రెసు రాజకీయాలలో మరికొంత వెనుకబడిపోయి రామయ్యగారే మరు. కాంగ్రెసులో చేరే కూడా ఆయన శక్తిసామర్థ్యాలు వృధాపోవడానికి రఘురామయ్యగారు కారణం. మరి బ్రహ్మానందరెడ్డిపై ఆగ్రహంతో ఆయన కాంగ్రెసు వదిలి వైదొలగిపోతే రంగాగారికి గ్రహణం పడిపోయింది. వామనుడు కిలి దానం ఇచ్చిన తర్వాతే ఒక అడుగు కన్ను అడ్డు పెట్టాడట. వామనుడు దర్భతో పొడిచి శుక్రాచార్యుని ఏకాక్షిని చేశాడట. అలాగే రంగాగారి పాలిట మొన్న ఎవరకు రఘురామయ్య శుక్రాచార్యులు అయ్యారు.

వెంగళరావు, బ్రహ్మానందరెడ్డిల యీ సంఘటనలన్నీ ఏకం చేసాయి. రాష్ట్రపతి ఎన్నికలో రంగాగారి ఎన్నిక భాగ్యం. కాని పోటీచేసిందికనుక ఎన్నిక తతంగం జరగాల్సి వచ్చింది.

ఈ సమోధ్యలో భాగమే శాసన మండలి ఉప ఎన్నికలలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కానేరని మన లయ్య. రాజా నారపరెడ్డి కాంగ్రెసు అభ్యర్థులు కావడం. నారపరెడ్డి మాజీ మంత్రికాకుండా బ్రహ్మానందరెడ్డికి సన్నిహితుడు. వెంగళ్ళ సత్యనారాయణ, నారపరెడ్డి నిజాముద్దీన్‌రెడ్డి బ్రహ్మానందరెడ్డి అనుచర వర్గంలో ముఖ్యులు.

అన్ని సమోధ్యలు రానురానూ పూర్తిగా జరగాల్సింది ఒకటివున్నది. అసలైతే కాస్త పోటీ ఉంటే కదలిక జరగుతుందని తెలిసి చెప్పారు. వెంగళరావు కాంగ్రెసుపార్టీ దర్శించుకున్న సిద్ధాంతం ప్రత్యక్షము మళ్ళీ రంగస్థలంలోకి రావడం.

సంజీవరెడ్డి ఎన్నికలాగానే జనతాపార్టీలోకి దూకాలనుకున్న యువర్గం బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడు కావడంతో తోకముడిచేసి గమ్మున ఉన్నారు. దానితో జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ లో చెప్పుకోతగిన మద్దతుదార్లు కరువు అవుతారు. ఏమయినా కాంగ్రెసులో ఉండిపోయిన కొన్ని అక్రమాలు మళ్ళీ తొలగిపోవడం, సరిచేయడం ప్రారంభమయింది. ★

పేరారెడ్డి
(మొదటిపేజీకొరవ)

శ్రీ పేరారెడ్డి అటువంటి ఉద్యమశీలి ఏకాకిగా వున్న అదనుచూసి మృత్యువు మొత్తమ్మీద ఎదిరించి నిలువలేక పోయారు!

పేరారెడ్డిగారు జమీందారీ ఉద్యమంలో ఆరితేరినారు. శ్రీ బద్దెపూడి వెంకట నారాయణరెడ్డిగారికి అన్ని ఉద్యమాల్లో కుడిభుజంగా వుండిన వ్యక్తి. జిల్లా జమీన్ రైతు సంఘాధ్యక్షుడుగా వ్యవహరించారు, సూళ్ళూరుపేట తాలూకా అభివృద్ధే పేరారెడ్డిగారి ప్రాణం. తాలూకా సమస్యల కొరకు ప్రతి ఒక్కరితో పోట్లాడేవారు, పనులు సాధించేవారు. వ్యక్తిగతంగా జిల్లాలో తాను ఏ వర్గానికి చెందినా; తాలూకా శ్రేయోదృష్టితో అధికారంలో వున్న ప్రతి ముఖ్యమంత్రికి అనుకూలంగా వుండి, తన నిష్కల్మష నిర్మొగమోటపు వైఖరితో అందరి గుర్తింపును పొందిన వ్యక్తి. సమితి అధ్యక్షుడుగా తాలూకాకు ఎనలేని సేవచేసిన వ్యక్తి. పేరారెడ్డిగారి మరణంతో తాలూకా నిరంతరం అప్రమత్తంగా పాటుపడే పోట్లాడే నాయకుణ్ణి సూళ్ళూరుపేట తాలూకా కోల్పోయింది.

పేరారెడ్డిగారు కొటపోలూరులోని ఇల్లు వాకిలి, సంసారం గృహాలను వదలి, జిల్లా వరి సంవత్సరాల్లో సూళ్ళూరుపేటలో బజారురోడ్డు అనుకుంటున్న కవతోటలో ఆశ్రమ జీవితం గడుపుతూ, తాలూకాలో అనేకసార్లు ప్రసిద్ధ రాజకీయం చేశారు, అలసట ఆక్కడే అసువులు బాశారు.

పేరారెడ్డిగారి మరణంతో 'జమీన్ రైతు' ఒక హితుణ్ణి కోల్పోయింది. పేరారెడ్డిగారి కుటుంబానికి, అభిమాన వర్గానికి మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

"జిల్లాసరిహద్దులో పెట్టనికోట"

రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి పేరారెడ్డిగారి మరణవార్తవిని, హైదరాబాదు నుండి ఈ సంతాపసందేశం పంపారు—

"శ్రీ బద్దెపూడి పేరారెడ్డి జిల్లా సరిహద్దులో పెట్టనికోట. పి. ఎం. కె పార్టీ ప్రచారానుండి తాలూకాను కాపాడి, కాంగ్రెసుకు ఎనలేని సేవ చేసిన వ్యక్తి. ఎప్పుడూ తాలూకా అభివృద్ధి కృషిలో నిమగ్నమైన వ్యక్తి. పేరారెడ్డిగారి మరణం కాంగ్రెసుకు, సూళ్ళూరుపేట తాలూకాకు తీరని నష్టాన్ని కల్గించింది. వారు లేనిలోటు తీర్చరానిది. వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను". ★

జనవాణి
(8వపేజీ కొరవ)

దక్షిణ భాగాల రిపోర్టులలో ప్రచురింపబడినా, అవి ప్రభుత్వ రికార్డులకేగాని, ప్రజలకు దక్కనట్లున్నాయి. కనుక మీరు 'జమీన్ రైతు'లో ఒక పేజీ కేటాయించి వారివారి సభల్లో మనజిల్లా ప్రతినిధుల ప్రసంగాలను, కార్యకలాపాలను వివరంగా అందిస్తే బాగుంటుంది. మీరు అరపాదశపా రాజ్యసభలో జనార్దనరెడ్డిగారి ప్రసంగాలను వ్రాస్తున్నారు. ఆ విధంగానే అందరి సభ్యుల ప్రసంగాలను ప్రచురించమని కోరుతున్నాను.

నెల్లూరు —వి. రామచంద్రయ్య

★

రైతుఘోష

నెల్లూరు స్టోరేజ్ డ్యామ్ పెన్నార్ట్ సర్వేపల్లి కాల్వ్రెడ్డి వెళ్ళల్సి చేయాలని 1976 లోనే పరిశీలనలు గావిస్తుండినారు. 1977 ఫిబ్రవరిలో ఏట్లో సీల్లు వుండా బిడ్జి పని చేయుటకు ఎంతో అనుకూలంగా వుండింది. కాని పి. డబ్ల్యు. డి. వారు ఆ సమయంలో బ్రిడ్జిపని ప్రారంభించకుండా, మేలో మొదలుపెట్టి, జూన్ లో వచ్చిన పెన్నానీటిని సముద్రంపాలు చేశారు.

పి డబ్ల్యు డి అధికారుల ఈ నిర్లక్ష్యం వల్ల ఆకాలువక్రింద ఆయకట్టురైతులు నార్లు పోసుకునే అదను దాటిపోయి ఎంతో నష్టానికి గురి అయ్యారు. అంతేకాదు, చాలా గ్రామాల్లో త్రాగడానికి నీళ్లులేక పశువులు అల్లాడిపోతున్నాయి. రణకు కాపు చెప్పలేము.

ఏ కారణంతో పనిచేయతగిన అదనులో చేయక, పెన్నకు ప్రవాహం వచ్చే అదనులో పని ప్రారంభించి నోటలేని అమాయకపు రైతాంగాన్ని నానా యిబ్బందులకు గురిచేయవలసి వచ్చిందో, దీనికి కారకులెవరో విచారించేవారు లేరా? ఓట్లకువచ్చే నాయకులు యిప్పుడు ఏమైనారు? వెంటనే తగు చర్యలు తీసుకొని ఇకముందైనా ఇలాంటి పొరపాట్లు జరగకుండా చక్కచేసి మాగాణి రైతులను కాపాడాలని కోరుతున్నాము.

సర్వేపల్లి కాలువ, సక్రమంగా అవి పూర్తి చేయుటకు కొన్ని లక్షల రూపాయల పనులకు టెండర్లు పిలిచారు. కాని ఇంతవరకు కాంట్రాక్టుపట్టి ఎవరు చేయలేదు. రైతులు నీటికొరకు ఎల్లవద్యాను ఎన్ని కాలం గుటకావేసిందేనా?

— ఈపూరు వెంకురెడ్డి
గుడ్లూరివారిపాళెం

★

రైస్ మిల్లు అమ్మబడును

నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాళెం రైల్వే స్టేషనుకు దగ్గరలోగల మంచి రన్నింగ్ కండిషనులోవున్న 40 హెచ్. పి మోటారుతో షుమారు 45×65 పోలు కలిగి 7 (ప్యాడీస్టాక్) గోడౌన్ల వసతి షుమారు 350 అంకణములు స్థలముతో కలిగిన రైస్‌మిల్లు అమ్మబడును. కావలసినవారు యీ క్రింది అడ్రసువారితో సంప్రదించవలసినది.

బండా రామచంద్రారెడ్డి
విద్యానగర్ పి.ఓ. - బుచ్చిరెడ్డిపాళెం.

జమీన్ రైతు చందా

సంవత్సరచందా	రు. 25-00
6 మాసములకు	రు. 13-00
విడిప్రతి	రు. 00-50

PHONE : 1883

SRI MAHALAKSHMI ENGINEERING COMPANY

Dealers : Oil Engines, Spare Parts and Electric Motors

Suppliers & Contractors of :

G. I. Pipes, Pipe fittings and all Engineering goods.

15-584, Subedarpet Road, Nellore.

ద్వితీయసంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు

మా

హృదయపూర్వక శుభాకాంక్షలు

శ్రీ మహాలక్ష్మి ఇంజనీరింగ్ కంపెని

(కనకమహల్ ఎదురుగా)

సుబేదారుపేటరోడ్డు : : నెల్లూరు.

డీలర్సు : ఫిలిప్స్, జనతా ఆయిల్ యింజన్లు, ఎలక్ట్రికల్ మోటార్లు, స్పేర్‌పార్ట్సు మరియు జి. ఐ. పైపులు, పైపుఫిట్టింగ్సు విక్రయించబడును.

ఇట్లు,
కె. వెంకటేశ్వర్లు
కంట్రాక్టరు.

ఫర్నిచర్సు

శ్రీ లక్ష్మివెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్

(సినారిస్ సూపర్ మార్కెట్ ప్రక్కన)

17-61, ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఆధునాతన పద్ధతులలో మీరు కోరినట్లుగా మీకు కావలసిన ఫర్నిచర్ తయారుచేసి సకాలములో సప్లయిచేయబడును.

స్కీము పద్ధతిలోకూడా ఫర్నిచరు పొందవచ్చును

ఫర్నిచర్‌కు ఆర్డరిచ్చి మమ్ము ప్రోత్సహించ ప్రార్థన.

ప్రొప్రైటర్సు,
చిన్నప్ప అండ్ బ్రదర్సు

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)